WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 199 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 15 జూలై 2025 | వెల : 2-00

## ఫైబర్‌నెట్‌ను
# గాడిలో పెట్టండి



- వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసింది .. రాజకీయ అవసరాలకు వాడుకుంది
- లేని పోస్టులు సృష్టించారు.. కార్యకర్తలకు ఉద్యోగాలు ఇచ్చారు
- కనెక్షన్లు సగానికి తగ్గి ఖర్చు పెరిగింది.. కనెక్షన్లు పెంచడంపై దృష్టి పెట్టండి
- కేబుల్ ఆపరేటర్లకు సెట్‌టాప బాక్సులు ఇవ్వండి.. ఏపీ ఫైబర్‌నెట్ సమీక్షలో సీఎం ఆదేశాలు
- 2019 నాటికి 8.7 లక్షల కనెక్షన్లు ఉన్నాయి
- ప్రస్తుతం 4.5 లక్షలకు తగ్గిపోయాయి
- ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు

**స్వర్ణసాగరం అమరావతి**

గత వైసీపీ హయాంలో నిర్వీర్యమైన ఏపీ ఫైబర్‌నెట్‌ను తిరిగి గాడిలో పెట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ఫైబర్‌నెట్ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, యువతకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో ఫైబర్‌నెట్ లక్ష్యం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో 8.70 లక్షల కనెక్షన్‌లు ఉండగా..వైసీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి ఆ సంఖ్య నాలుగున్నర లక్షలకు పడిపోయిందని, ఖర్చుపెరిగిపోయిందని చెప్పారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం ఏపీ ఫైబర్‌నెట్‌పై సీఎం సమీక్ష నిర్వహించారు. సంస్థ ముందున్న సవాళు ,,ఆర్థిక సమస్యలు, ఫైబర్‌నెట్‌ను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షలో దృష్టిసారించారు. వేగవంతమైన ఇంటర్నెట్ సేవల అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారత్‌నెట్-2 ప్రోగ్రామ్‌లో చేరాలని మౌలిక సదుపాయాల కల్పన శాఖను ఆదేశించారు. ఈ మేరకు కేంద్రానికి తక్షణమే సమాచారం ఇవ్వాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి యువరాజ్‌కు సీఎం సూచించారు. భారత్‌నెట్-2లో చేరాక ఫైబర్‌నెట్ నిర్వహణను ప్రైవేటుకు అప్పగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భారత్‌నెట్-1 ప్రోగ్రాం కూడా కొనసాగాలన్నారు. ఫైబర్‌నెట్‌పై ఆధారపడ్డ 6,000 మంది కేబుల్ టీవీ ఆపరేటర్లకు సెట్‌టాప్ బాక్సులను అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

**దొడ్డిదారిన వైసీపీ కార్యకర్తలకు కొలువులు**

తమ హయాంలో కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపామని చంద్రబాబు చెప్పారు. 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చామన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం దొడ్డిదారిన ఆ పార్టీ కార్యకర్తలకు ఉద్యోగాల కోసం లేని పోస్టులు సృష్టించిందని చెప్పారు. ఏపీ ఫైబర్‌నెట్‌కు 2025 నుంచి 2035 వరకూ రూ. 1,900 కోట్లు కేంద్రం నుంచి నిధులు వస్తాయని అధికారులు వివరించారు. చిత్తూరు, విశాఖ జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల్లో ఫైబర్‌నెట్‌ను లీనియర్ నుంచి రింగ్ నెట్‌వర్క్‌కు మార్చేందుకు రూ. 430 కోట్లు ఇస్తుందని చెప్పారు. ఫైబర్‌నెట్ కనెక్షన్లు పెంచడంపై దృష్టిసారించాలని సీఎం ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల తగ్గుదలకు కారణాలనూ సీఎం విశ్లేషించారు. 2014-19 మధ్య కాలంలో ట్రిపుల్‌ప్లే(టీవీ, ఇంటర్నెట్, ఫోన్) సదుపాయంతో నెలకు రూ. 149కే సేవలు అందిచేవారమని, దానిని రూ. 350కు పెంచడంతో పాటు నాణ్యతలేకుండా చేశారని సీఎం అసహనం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న వర్చువల్ క్లాస్‌రూమ్‌లను పునరుద్ధరించాలని సూచించారు. రాష్ట్రంలోని 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్‌నెట్ సేవలు అందిస్తున్నామని అధికారులు వివరించారు. వ్యవసాయరంగంలో డ్రోన్ సేవలను అందించాలని సీఎం చెప్పారు. డ్రోన్ పోర్టల్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు. సమీక్షలో ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఎండీ ప్రవీణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

- మిగతా3లో



### విభేదాలు..
### వివాదాలుగా మారకూడదు

- భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ సూచన
- దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది
- బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి

## నేడు న్యూఢిల్లీకి
# సీఎం చంద్రబాబు



- న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ !
- కేంద్ర మంత్రులతో సమావేశం కానున్న చంద్రబాబు నాయుడు
- తర్వాత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నర్సింహారావు జీవితంపై ప్రసంగించనున్న సీఎం చంద్రబాబు నాయుడు

**స్వర్ణసాగరం అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. మంగళవారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటలకు ఆయన న్యూఢిల్లీకి చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి అమిత్ షా, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవి, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి నారా - మిగతా3లో



### విశాఖపట్నం పోర్ట్
# వరల్డ్ టాప్ 20

- కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్
- ఈ రోజు జరిగిన కాంక్లేవ్ మంచి ఫలితాలు ఇస్తుందని భావిస్తున్నాం
- మారిటైమ్.. ట్రేడ్స్ పై ఫలప్రదమైన చర్చ జరిగింది
- భవిష్యత్తులో క్రూయిజ్ రంగం కీలకంగా పనిచేస్తుంది
- విశాఖ పోర్టు ప్రపంచంలో టాప్ 20 లో ఉంది
- విశాఖపట్నం పోర్టు పరిధిలో 320 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన చేశాం.'

3



### నేరాల రాజధానిగా బిహార్

- నిరుద్యోగ యువత హత్యలు చేస్తూ గూండాలుగా మారుతుంటే.. సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకే తాపత్రయపడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ




### పొగాకు కొనుగోళ్లలో
# వేగం పెంచండి

- కొనుగోలు కేంద్రాలను పెంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఒక 1 కేజీ నుంచి 20 క్వింటాల పొగాకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా కొనుగోలు చేయండి..పెద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని సూచన
- వీలైనన్ని గోడౌన్స్ ను పెంచండి...అవసరమైతే ప్రైవేట్ గోడౌన్స్ అద్దెకు తీసుకోండి
- రైతులకు నష్టం వాటిల్లకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించిన మంత్రి అచ్చెన్న

### భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాముఖ్యతను పౌరులు అర్థం చేసుకోవాలి



- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలి
- 'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు.. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి
- సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు



### గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

- లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా
- హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్,

# మా ఓపికను చేతగానితనంగా తీసుకోవద్దు




- చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం
- వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం
- తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం

**స్వర్ణసాగరం తాడేపల్లి**

మా ఓపికను మీరు చేతగానితనంగా తీసుకోవద్దని కూటమి ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం. వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం.. తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం చేశారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న రాక్షస పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. - మిగతా3లో

## భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాముఖ్యతను

# పౌరులు అర్థం చేసుకోవాలి



భావ ప్రకటనా స్వేచ్ఛపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని సూచించింది. సోషల్ మీడియాలో పెరుగుతున్న విభజన ధోరణులను నియంత్రించాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. 'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి. తమ వ్యాఖ్యలతో సంయమనం పాటించాలి. సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. అందువల్ల ప్రజలే స్వయంగా బాధ్యత తీసుకోవడం చాలా ముఖ్యం. సోషల్ మీడియా, సమాజంలో ఉద్రిక్తతలను వ్యాప్తి చేసే ఇతర వేదికలపై ఏమీ చెప్పొద్దు' అని కోర్టు పేర్కొంది. పౌరుల్లో సోదరభావ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. వేర్పాటువాద ఆలోచనలు వేగంగా వ్యాప్తి చెందుతున్న నేటికాలంలో పౌరులు ఆలోచనాత్మకంగా మాట్లాడాలని సూచించింది. విచారణ సందర్భంగా.. సర్వోన్నత న్యాయస్థానం 'మేం భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకం కాదు. కానీ, రాజ్యాంగంలో దానిపై ఇప్పటికే సహేతుకమైన పరిమితులు ఉన్నాయి. ప్రజలు ఈ పరిమితులను పాటించాలి' అని చెప్పింది. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన, రెచ్చగొట్టే పోస్టుల పై ఆందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌కు సంబంధించిన కేసును విచారిస్తున్న సమయంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛ, సమాజంలో సామరస్యాన్ని కొనసాగించే ప్రవర్తనా నియమావళిని రూపొందించవచ్చా? అని కోర్టు పరిశీలిస్తోంది. సోషల్ మీడియాలో హిందూ దేవతలపై అభ్యంతరకరమైన పోస్టులను పోస్ట్ చేసినందుకు తనపై దాఖలైన అనేక ఎఫ్ఐఆర్‌ల నుంచి ఉపశమనం కోరుతూ వజాహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు బీవీ నాగరత్న, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారిస్తున్నది. ఇంతకు ముందు జూన్ 23న వజాహత్ ఖాన్‌కు అరెస్టు నుంచి కోర్టు మధ్యంతర ఉపశమనం కల్పించింది. జులై 14 వరకు పొడిగించారు. తన పాత ట్వీట్ల కారణంగా అసోం, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో తనపై కేసులు నమోదయ్యాయని కోర్టుకు తెలిపారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ శర్మిష్ఠ పనౌలిపై తాను గతంలో ఫిర్యాదు చేశానని.. ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. వజాహత్ ఖాన్‌కు ఇచ్చిన అరెస్టు నుంచి మధ్యంతర ఉపశమనాన్ని తదుపరి విచారణ వరకు కోర్టు పొడిగించింది. అలాగే, స్వీయ నియంత్రణ, బాధ్యతతో పౌరులు భావ ప్రకటనా స్వేచ్ఛను ఎలా ఉపయోగించుకోవాలో అనే అంశంపై సహాయం చేయాలని సర్వోన్నత న్యాయస్థానం న్యాయవాదులను కోరింది.

# విభేదాలు.. వివాదాలుగా మారకూడదు

**బీజింగ్:** విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ.. సంఘర్షణగా మారకూడదని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి. ఇటీవల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించింది. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు



ఏర్పాటు చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోంది. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉంది. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నా. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించాం. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఆర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుంది. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయి." అని జై శంకర్ తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## నేటి నుంచి భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు.. వాషింగ్టన్‌కు ఇండియా టీమ్




భారత్–అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం సోమవారం నుంచి మరో విడత చర్చలు జరుగనున్నాయి. అమెరికాలోని వాషింగ్టన్ నగరంలో ఇవాళ చర్చలు మొదలు కానున్నాయి. ఇప్పటికే భారత వాణిజ్య శాఖ అధికారులతో కూడిన ఓ బృందం వాషింగ్టన్‌కు చేరుకుంది. ఈ టీమ్‌లో చీఫ్ నెగోషియేటర్‌గా వ్యవహరించే వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ మాత్రం బుధవారం తన బృందంతో కలువనున్నారు. సోమవారం నుంచి నాలుగు రోజులపాటు ఈ వాణిజ్య చర్చలు జరగనున్నాయి. గురువారం ముగియనున్నాయి. వ్యవసాయం, ఆటోమొబైల్ లాంటి రంగాల్లో నెలకొన్న చిక్కు ముడులను తొలగించుకోవడానికి ఇరు దేశాలకు చెందిన బృందాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కూడా అదనపు టారిఫ్‌ల అమలును వాయిదా వేసింది. ఆగస్టు 1 వరకు పలు దేశాలకు గడువు పొడిగించింది. భారత్ ఈ చర్చల్లో పూర్తిస్థాయి ద్వైపాకిక్ష వాణిజ్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. ఆగస్టు 1 నాటికి తొలి విడత డీల్‌ను కుదుర్చుకోవాలని, ఆ తర్వాత కూడా చర్చలను కొనసాగించి పూర్తిస్థాయి ఒప్పందానికి రావాలని ప్రయత్నిస్తోంది. భారత్ వ్యవసాయం, పాల ఉత్పత్తుల విషయంలో అమెరికాకు టారీఫ్‌లలో రాయితీలు ఇచ్చేందుకు సుముఖంగా లేదు. మరోవైపు 26 శాతం టారిఫ్‌లను అమెరికా తొలగించాలని బలంగా కోరుతోంది. అలాగే స్టీల్‌పై 50 శాతం, ఆటో సెక్టార్‌పై 25 శాతం పన్ను తొలగించాలని కోరుతోంది.

# చిక్కుల్లో షేక్ హసీనా కూతురు!




బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కూతురు డాక్టర్ సైమా వాజెద్ చిక్కుల్లో పడ్డారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌత్–ఈస్ట్ ఏషియా ప్రాంతానికి ఆమె రీజియనల్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న సంగతి తెతలిసిందే. అయితే సొంత దేశంలో అవినీతి ఆరోపణలు వెల్లవెత్తడంతో.. డబ్ల్యూహెచ్‌వో ఆమెను నిరవధిక సెలవులపై పంపింది. ఇప్పటికే భారత్‌లో ఆశ్రయం పొందిన షేక్ హసీనాపై బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పలు అభియోగాలను నమోదు చేసింది. అయితే తాజాగా ఆమె తనయ సైమా వాజెద్‌పైనా అవినీతి కేసులు నమోదు చేసింది. దీంతో ఆమెను సెలవులపై పంపించిన డబ్ల్యూహెచ్‌వో.. సైమా స్థానంలో డాక్టర్ కాథరినా బూమీ ఇన్‌ఛార్జిగా కొనసాగుతారని వెల్లడించింది. అయితే ఆమె సెలవుల వ్యవహారంపై ప్రశ్న ఎదురుకాగా.. అదనంగా స్పందించేందుకు డబ్ల్యూహెచ్‌వో నిరాకరించింది. డబ్ల్యూహెచ్‌వో నిర్ణయంపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం స్పందించింది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిసిన ఓ అధికారి.. ఆమెను శాశ్వతంగా తప్పించాలని ఐక్యరాజ్య సమితి విభాగానికి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే.. డబ్ల్యూహెచ్‌వో రీజీయనల్ ఆఫీస్ న్యూఢిల్లీలోనే ఉంది. కాథరినా జులై 15వ బాధ్యతలు స్వీకరిస్తారని సమాచారం. సైమా వాజెద్‌పై అధికార దుర్వినియోగం, ఫోర్జరీ, ఫ్రాడ్ కేసులను బంగ్లాదేశ్ యాంటీ కరప్షన్ కమిషన్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. 1972 డిసెంబర్ 9న డా. ఎం.ఎ. వాజేద్ మియా (న్యూక్లియర్ సైంటిస్ట్), షేక్ హసీనా దంపతులకు సైమా వాజెద్ జన్మించారు. ఫ్లోరిడా(అమెరికా) బ్యారీ యూనివర్సిటీలో ఆమె సైకాలజీలో డిగ్రీ, పీజీ చేశారు. ఆర్గనైజేషనల్ లీడర్‌షిప్‌లో డాక్టరల్ చేశారు. స్కూల్ సైకాలజీలో స్పెషలిస్ట్ అయిన ఆమె.. ఆటిజం, మానసిక ఆరోగ్యంపై ఆమె చేసిన ప్రచారాలు అంతర్జాతీయ స్థాయిలో మార్పులకు దారితీశాయి. డబ్ల్యూహెచ్‌వో ఆమె నేతృత్వంలో మూడు తీర్మానాలకు ఆమోదం తెలిపింది. ఆమె భర్త ఖండకర్ మస్రూర్ హుస్సేన్ మితు. ఈయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఈ జంటకు నలుగురు పిల్లలు. అయితే వీళ్లు విడిపోయారంటూ ఆ మధ్య ప్రచారం జరిగినా.. అధికారికంగా ఇద్దరిలో ఎవరూ ఖండించకపోవడం గమనార్హం.

## నేరాల రాజధానిగా బిహార్



**పట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలు విమర్శలకు పదును పెడుతున్నాయి. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న వరుస హత్య ఘటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. 'దేశ నేరాల రాజధాని'గా బిహార్ మారిందని విమర్శించారు. నిరుద్యోగ యువత హత్యలు చేస్తూ గూండాలుగా మారుతుంటే.. సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. మరోవైపు భాజపా మంత్రులు కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఈసారి ఓటు అనే ఆయుధాన్ని ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాకుండా.. బిహార్‌ను కాపాడేందుకు వినియోగించాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో ఆదివారం దారుణం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టపగలు ఓ లాయర్‌ని దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. అంతకుముందు ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా, భాజపా నేత సురేంద్ర కేవాట్‌లు హత్యకు గురయ్యారు. వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు ప్రముఖ వ్యక్తులు హత్యకు గురవ్వడం రాష్ట్రంలోని శాంతిభద్రతలపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. సరిగ్గా ఎన్నికలకు ముందు ఇలాంటి వరుస ఘటనలు చోటు చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది. మరోవైపు ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా.. అధికారాన్ని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా రానున్న ఐదేళ్లలో కోటి మందికి ఉద్యోగాలు కల్పిస్తామని కీలక ప్రకటన చేశారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు



**న్యూఢిల్లీ:** మూడు రాష్ట్రాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గవర్నర్లను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్, గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతి రాజు, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా నియమిస్తూ సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు

**అశోక్ గజపతి రాజు రాజకీయ నేపథ్యం**

పూసపాటి అశోక్ గజపతి రాజు టీడీపీ సీనియర్ నేతగా, కేంద్ర మాజీ మంత్రిగా రాజకీయాల్లో రాణించారు. తాజాగా ఆయన్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గోవా గవర్నర్‌గా నియమించారు. అశోక్ గజపతిరాజు ఏడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2014లో ఎంపీగా గెలిచి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్, రెవెన్యూ, వాణిజ్య పన్నులు, ఫైనాన్స్ వంటి కీలక శాఖలను నిర్వహించారు.

**రాజవంశీయ నేపథ్యం**

అశోక్ గజపతి రాజు తండ్రి పూసపాటి విజయరామ గజపతి రాజు. విజయనగరం సంస్థానపు చివరి మహారాజు. అశోక్ గతపతి రాజు రాజకీయాలతో పాటు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్‌గా సేవలందించారు. ఇవాళ గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజును నియమిస్తున్నట్లు రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేస్తేనే.. నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు



**నాగ్‌పుర్:** ప్రజా పరిపాలన క్రమశిక్షణగా సాగాలంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేయడం అవసరమని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అలా ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు వేసేవారే ఈ సమాజానికి కావాలని అభిప్రాయపడ్డారు. ఒక్కోసారి ప్రభుత్వం చేయలేని పనిని కూడా కోర్టు ఉత్తర్వులు చేయిస్తాయన్నారు. నాగ్‌పుర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్లు వేసే కొంతమంది వ్యక్తులు సమాజంలో ఉండాలి. అప్పుడే రాజకీయ నాయకులు క్రమశిక్షణగా వ్యవహరిస్తారు. న్యాయస్థానం ఇచ్చే ఉత్తర్వులు మంత్రుల నిర్ణయాల కంటే బలమైనవి. కొన్నిసార్లు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రజాప్రతినిధులు సరైన నిర్ణయాలు తీసుకోలేరు. అలాంటప్పుడు కోర్టులు ఆదేశాలిస్తే వాటిని ప్రభుత్వాలు తప్పనిసరిగా, తక్షణమే పాటించాల్సి వస్తుంది" అని గడ్కరీ అన్నారు. గతంలో కొందరు సమాజశ్రేయస్సు కోసం ప్రభుత్వాలతో న్యాయపోరాటం చేశారని కేంద్రమంత్రి ఈసందర్భంగా గుర్తుచేశారు. వారి పోరాటంతో ప్రభుత్వాలు కూడా తలొగ్గి నిర్ణయాలు మార్చుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. "కోర్టుల్లో కేసులు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాదు.. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేసేందుకు సమాజానికి ఉన్న శక్తిమంతమైన సాధనం. బాధ్యాతయుత పాలన, ప్రజాప్రయోజనాలను పరిరక్షించడం కోసం న్యాయవ్యవస్థను సమర్థంగా ఉపయోగించుకోవాలి" అని గడ్కరీ సూచించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.జ

## రష్యాలో 10 లక్షలమంది భారత కార్మికులకు ఉపాధి!



ఇంటర్నెట్‌డెస్క్: దేశంలోని పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికశక్తి కొరతను అధిగమించేందుకు భారత్‌వైపు రష్యా దృష్టి సారించింది. దాంతో ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల మంది నైపుణ్యం కలిగిన భారత కార్మికులకు రష్యా ఉపాధి కల్పించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఆ దేశంలో యాకటెరిన్‌బర్గ్‌లో ఒక కొత్త కాన్సులేట్ జనరల్ ప్రారంభం కానుంది. ఇది వలస కార్మికుల అంశాలను పరిశీలించనుంది. ఈ విషయాన్ని ఉరల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చీఫ్ అంద్రీ బెసెడిన్ ఓ మీడియా సంస్థకు వెల్లడించారు. రష్యాలోని ఉరల్ పర్వతాలకు సమీపంలోని యాకటెరిన్ బర్గ్ ప్రాంతం భారీ పరిశ్రమలకు నిలయంగా ఉంది. అక్కడ మిలిటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ కూడా ఉంది. ఈ పారిశ్రామిక సంస్థలు ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని బెసెడిన్ అన్నారు. మన దేశంతో పాటు శ్రీలంక, ఉత్తరకొరియా నుంచి కార్మికులను రప్పించేందుకు రష్యా ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రక్రియలో కొన్ని సమస్యలు ఉన్నాయని భావిస్తోంది. 2024 నుంచి రష్యా సంస్థల్లో పనిచేసేందుకు భారత్ నుంచి వలస కార్మికులు రావడం ప్రారంభమైంది. రష్యా కార్మికశాఖ అంచనా ప్రకారం.. 2030 నాటికి ఆ దేశంలో కార్మిక శక్తి కొరత 3.1 మిలియన్లుగా ఉండనుంది. ఈ క్రమంలోనే విదేశీ కార్మికులను ఆహ్వానిస్తోంది.

# నేడు న్యూఢిల్లీకి సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు వేర్వేరుగా సమావేశం కానున్నారు.
అలాగే నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వికే సారస్వత్, ఢిల్లీ మెట్రో ఎండీతో సైతం సీఎం చంద్రబాబు భేటీ అవనున్నారు. ఇక ప్రధాని సంగ్రహాలయలో మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నర్సింహారావు జీవితంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించనున్నారు. అలాగే భారత పరిశ్రమ సమాఖ్య–సీఐఐ స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు.

**న్యూఢిల్లీలో సీఎం చంద్రబాబు షెడ్యూల్ ఇలా..**

జులై 15వ తేదీ మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల మధ్య కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు.
మధ్యాహ్నం 2. 30 గంటలకు సీఎం చంద్రబాబుతో ఆయన అధికారిక నివాసంలో నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ సమావేశం కానున్నారు.
మధ్యాహ్నం 3.00 గంటలకు సీఎం చంద్రబాబును ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ఢిల్లీ మెట్రో ఎండీ కలవనున్నారు.
సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ప్రధాని సంగ్రహాలయను సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. అనంతరం మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సంస్మరణ సభలో 'పీవీ జీవితం, వారసత్వం'పై ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు.
సాయంత్రం 7.00 గంటలకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు.
బుధవరం అంటే.. జులై 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం భేటీ కానున్నారు. అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆయన సమావేశం కానున్నారు.
రాత్రి 7 గంటలకు సీఐఐ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.
రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా పలు అంశాలపై కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించనున్నారు.
స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారంపై టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో చేపట్టాల్సిన ప్రాజక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల ఆదాయ పెంపుదల తదితర అంశాలతో పాటు.. దేశంలో అధిక వృద్ధి రేటు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ అధ్యయనం చేసిన విషయం విదితమే. సీఐఐ నిర్వహిస్తున్న కార్యక్రమంలో సీఎం చంద్రబాబుకు ఈ టాస్క్‌ఫోర్స్ నివేదికను అందజేయనుంది.
అనంతరం... రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సీఐఐ పోషించాల్సిన కీలక పాత్రపై సీఎం చంద్రబాబు ప్రసంగించనున్నారు.
గురువారం అంటే.. జులై 17వ తేదీ ఉదయం 9 గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారు.

తెలుగు రాష్ట్రాల సీఎంలు సమావేశం..!

మరోవైపు.. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు న్యూఢిల్లీలో భేటీ అయ్యే అవకాశమున్నట్లు తెలుస్తుంది. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో వీరిద్దరు భేటీ అయ్యే అవకాశమున్నట్లు సమాచారం. పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణలో పలు రాజకీయ పార్టీల నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రం నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఏపీ ఇప్పటికే సమాధానం ఇచ్చింది. అయితే దీనిపై చర్చలే ముఖ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఈ అంశంపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో వీరిద్దరు సమావేశమయ్యే అవకాశముందని తెలుస్తుంది. ఇక సీఎం చంద్రబాబు రెండు రోజుల న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ కానున్నారు. అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా బుధవారం న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఆయన సైతం అదే రోజు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌లో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టులు, నీటి కేటాయింపులతోపాటు పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఈ సీఎంలు ప్రాథమిక చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. అయితే పోలవరం – బనకచర్లపై కేంద్రం లేవనెత్తిన అంశాలపై సీఎం చంద్రబాబు ఇప్పటికే సమగ్ర నోట్స్ తయారు చేసినట్లు సమాచారం. అలాగే ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ తెరపైకి తీసుకు వచ్చిన అంశాలను కూడా ఈ సందర్భంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్.. తెలుగు రాష్ట్రాల సీఎంలకు ఒకే సారి అపాయింట్‌మెంట్ ఇచ్చారా? లేకుంటే వేర్వేరుగా ఇచ్చారా ? అనే అంశంపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో వీరి భేటీపై కొంత సందిగ్ధత నెలకొంది.

# పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి



**గుంటూరు :** మార్క్ ఫెడ్ ద్వారా చేపట్టిన పొగాకు కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం గుంటూరు రూరల్ ప్రాంతంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పొగాకు సాగుచేసే ప్రాంతాలైన ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్ లు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పర్చూరు ఎమ్మెల్యే ఎలూరి సాంబశివరావు, వ్యవసాయ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో పొగాకు కోనుగోళ్లపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 2024–25 సంవత్సరంలో నల్లబర్లీ పొగాకు 80 మిలియన్ కిలోల ఉత్పత్తి జరిగిందన్నారు. 22 పొగాకు కంపెనీలు 36.00 మిలియన్ కిలోల పంటను కొనుగోలు చేసాయని అన్నారు. ఈ నెల 21 నుండి సన్న, చిన్నరైతులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు యాప్ లో నమోదు కాబడని పొగాకు రైతులందరికి లబ్ధి చేకూరేలా మార్క్ ఫెడ్ అధికారులు, సిబ్బంది కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ప్రతి రైతు దగ్గర కేజీ పొగాకు కూడా మిగలడానికి వీల్లేదని, జూలై నెలలో కనిష్ఠంగా 1 కేజీ నుంచి గరిష్ఠంగా 20 క్వింటాల పొగాకు వరకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా పొగాకును కొనుగోళు చేయాలని అధికారులను సూచించారు. చిన్న రైతులకు తోడ్పాటును ఇవ్వటంతో పాటు పెద్ద రైతుల వద్ద కూడా త్వరితగతిన పొగాకు కొనుగోళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైన మేర కొనుగోళ్ల కేంద్రాలను పెంచాలని, గోడౌన్స్ సరిపోకపోతే ప్రైవేట్ గోడౌన్స్ ను అద్దెకు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద నుండి గోడౌన్స్ కు పొగాకును తరలించేందుకు రవాణా ఖర్చుల వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని కలెక్టర్లు మంత్రి దృష్టికి తీసుకురాగ వెంటనే మంత్రి స్పందిస్తూ కేంద్రాల నుండి గోడౌన్స్ వరకు అయ్యే రవాణా ఖర్చు వలన రైతులు ఇబ్బందులకు గురి అవ్వకూడదని, ఆ ఖర్చును కూడా మార్క్ ఫెడ్ భరిస్తుందని కలెక్టర్లకు హామీ ఇచ్చారు. కొనుగోలు యాప్ లో నమోదైన రైతుల వద్దనే కాకుండా నమోదు కానీ రైతుల వద్ద కూడా పొగాకును కొనాలని అధికారులకు తెలిపారు. రేపటి నుండి రైతులకు సమాచారం చేరవేసే పనిలో అధికారులు ఉండాలని, ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళు జరగాలని, వచ్చే సోమవారం నుండి నూతన ప్రణాళిక ప్రకారం కొనుగోళ్లు యధావిధిగా జరగాలని మంత్రి అచ్చెన్న తెలిపారు. రానున్న సీజన్ లో రైతులు పొగాకుకు ప్రత్యామ్నాయంగా వేరే పంటలను వేయాలని అందుకు వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రైతులకు అందుబాటులోకి ఎరువులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 1276 ఆర్ ఎస్ కే , (రైతు సేవా కేంద్రం) పీఏసీఎస్ లలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఎరువులు వాడకం ఎక్కువ ఉన్న ప్రాంతాలను గుర్తించి మరిన్ని ఆర్ ఎస్ కే ల ద్వారా ఎరువులను రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ డిల్లీరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మార్కెటింగ్ డైరెక్టర్ సునీత, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

# రెండో భూ సేకరణకు బ్రేక్..?



**అమరావతి :** అమరావతి రెండో విడత భూ సేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? సీఎం చంద్రబాబు పునరాలోచనలో పడ్డారా? తాత్కాలికంగా వాయిదా వేయడానికి సిద్ధపడ్డారా? క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారా? అమరావతి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జూన్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అమరావతి భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొద్దిరోజులుగా అమరావతి ప్రాంతంలో అదనపు భూముల సేకరణకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే గతం మాదిరిగా అమరావతి రైతుల నుంచి అనుకున్న స్థాయిలో ఆసక్తి మాత్రం కనిపించలేదు. దీంతో తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చింది. డిప్యూటీ సీఎం పవన్ తో పాటు మంత్రుల అభిప్రాయం మేరకు చంద్రబాబు ఈ విషయంలో వెనక్కి తగ్గినట్లు ప్రచారం సాగుతోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త కళ వచ్చింది. ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి యధా స్థానానికి వచ్చింది. అదే సమయంలో గత ఏడాదిగా నిధుల సమీకరణ పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వ హామీతో ప్రపంచ బ్యాంకు తోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల రూపాయల రుణం అందింది. ఇతర మార్గాల్లో సైతం నిధుల సమీకరణ పూర్తయింది. దీంతో టెండర్లు ఖరారు అయ్యాయి. మరో రెండు నెలల్లో వేలాదిమంది ఇంజనీర్ల పర్యవేక్షణలో అహోరాత్రులు పనులు చేయించి అమరావతి నిర్మాణ పనులను కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే అంతర్జాతీయ నగరాల సరసన అమరావతిని చేర్చాలని చంద్రబాబు సర్కార్ గట్టి సంకల్పంతో ఉంది. అందుకే అదనంగా మరో 35 వేల ఎకరాల భూమిని సేకరించాలని భావించింది. అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు మరికొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రణాళిక వేసుకుంది. ఓ పదివేల ఎకరాల భూమిని ప్రభుత్వం తన వద్ద ఉంచుకోవాలని చూసింది. అయితే ఇది మంచి ఆలోచన అయినా.. అమరావతి రైతుల్లో అనేక రకాల అనుమానాలు ప్రారంభం అయ్యాయి. గత ఐదేళ్ల వైసిపి విధ్వంసాన్ని గుర్తించుకొని.. లేనిపోని ఇబ్బందులు ఎందుకన్నది అమరావతి రైతుల అభిప్రాయం. చంద్రబాబు సమర్థతపై వారికి నమ్మకం ఉన్నా.. ఒకవేళ భవిష్యత్తులో అధికారం మారితే పరిస్థితి ఏంటన్న అనుమా నం మాత్రం వారిని వెంటాడుతోంది. అందుకే వారంతా ఈ అదనపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నారు. తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు కొందరు మంత్రులు. అదనపు భూసేకరణకు అమరావతి రైతులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. అదనపు భూసేకరణ పేరుతో లేనిపోని ఇబ్బందులు ఎందుకని అన్నారు. అమరావతి రాజధాని భూ సేకరణకు సంబంధించి మంత్రులు ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడాన్ని కూడా ప్రస్తావించారు. ఇప్పటివరకు అమరావతి రాజధానిని వ్యతిరేకించిన వైసీపీ వర్గాలకు ఇది అవకాశం ఇచ్చినట్టు అవుతుందని కూడా చెప్పుకొచ్చారు. దీంతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జనసేన అధినేత పవన్ మాట్లాడిన సందర్భం కూడా ఇది తొలిసారి. దీనిపై చంద్రబాబు స్పందించారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేసి అమరావతి రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుందామని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరావతిలో అదనపు భూసేకరణకు సంబంధించి ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

## ఫైబర్‌నెట్‌ను గాడిలో పెట్టండి

-మొదటిపేజీ తరువాయి



**జగన్ పాలనలో ఫైబర్‌నెట్ కుదేలైంది ఇలా..**

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ జగన్ ఫైబర్‌నెట్‌ను ఏ విధంగా నిర్వీర్యం చేశారో సీఎంకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. 2015లో 13 మంది ఉద్యోగులతో ప్రారంభమైన ఏపీ ఫైబర్‌నెట్ తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేనాటికి 38,000 కిలోమీటర్ల మేర విస్తరించిందన్నారు. కనెక్షన్ల సంఖ్య 8,70,438కి చేరిందని,కేవలం 130 మంది సిబ్బందితో సేవలు అందించామని చెప్పారు. జగన్ అధికారపగ్గాలు చేపట్టిన తర్వాత ఫైబర్‌నెట్ విస్తరణ వైపు దృష్టి సారించలేదన్నారు. 2021–22లో కనెక్షన్లు 7,51402కు తగ్గాయని తెలిపారు.కానీ ప్రభుత్వ,అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది మాత్రం 127 నుంచి అమాంతం 918కు పెరిగిపోయారని పేర్కొన్నారు.2022–23 నాటికి సిబ్బంది 937కు చేరుకున్నారని, కనెక్షన్లు 7,29,654కు తగ్గిపోయాయని వెల్లడించారు. 2023–24 నాటికి ఉద్యోగుల సంఖ్య 1,350 మందికి చేరుకుంటే, కనెక్షన్లు 5,45,235కు తగ్గాయన్నారు.2024–25 నాటికి కనెక్షన్లు 5,06,422, ప్రస్తుతం 4,53,525కు పడిపోయాయని తెలిపారు. ఇక జగన్ హయాంలో ఫైబర్‌నెట్‌లో వ్యయాలు ఒక్కోఏడాది పెరుగుతూ వచ్చాయని చెప్పారు. జగన్ ప్రభుత్వం దిగిపోయాక ఖర్చులు రూ. 350 కోట్లకు, ఉద్యోగుల సంఖ్య 442కు పడిపోయిందన్నారు.ఇప్పటికే ఫైబర్‌నెట్ అక్రమాలపై మాజీ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదనరెడ్డిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు.

## మా ఓపికను చేతగానితనంగా తీసుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి




'రాజ్యాంగాన్ని, చట్టాలను చంద్రబాబు ప్రభుత్వం చాలా దారుణంగా దుర్వినియోగం చేస్తోంది. దీన్ని నియంతృత్వం అనాలా..? ఏమనాలి.?. అన్ని వ్యవస్థలను చంద్రబాబు దారుణంగా వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీశారు. టీడీపీ చెప్పినట్టు వినకపోతే వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా తప్పుడు కేసులు కోసం వాడుతున్నారు. వైఎస్సార్‌సీపీ సమావేశానికి వెళ్తున్నందుకు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేశారు. టీడీపీ వాళ్ళు గుడివాడలో దారి కాసి గొడవలు చేశారు. పోలీసులు ఉండగానే గంటన్నర సేపు గుండాలు మహిళ జెడ్పి చైర్మన్‌పై దాడికి దిగారు. పోలీసులు రక్షణలో వాళ్ళు దాడులు చేశారు.కారుని పోలీసులు తాళ్ళు కట్టి తీసుకెళ్లాలని యత్నించారు. పోలీసులు దాడి చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. టీడీపీ నాయకులు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేస్తుంటే ఆపే ప్రయత్నం చేయలేదు. దాడులు జరపకుండా నిలువరించలేదు. తాము అధికారంలో ఉన్నామని,మా గురించి ఎవరు గొంతెత్తి మాట్లాడకూడదనిదాడులు చేస్తున్నారు.
పోలీసులు ఎందుకు ఇంత దారుణంగా వ్యవహరిస్తున్నారు. ఈరోజు తప్పించుకోవచ్చు కానీ అందరూ చట్టం ముందు నిలబడాల్సి ఉంటుంది. దాడి చేసి తిరిగి ఉప్పాల రాముపై అక్రమ కేసు పెట్టారు. మాదాల సునీత అనే మహిళతో ఫిర్యాదు చేయించారు. ఆమె ఫ్లెక్సీలు చించారు. గాయం అయితే కారుతో గుద్దినట్టు కేసు పెట్టారు. ఉప్పాల రాము వెనకాల సీట్లు కూర్చొని ఉంటే ఆయన గుద్దించినట్టు కేసు పెట్టారు.
ఎలాగైనా కేసులు పెడతాం అన్నట్టు ఇష్టానుసారం కేసులు పెట్టేస్తున్నారు. హైకోర్టు అన్ని కోర్టులకు మెకానికల్‌గా రిమాండుకు పంపొద్దు అని ఆదేశాలు ఇచ్చింది. న్యాయస్థానాలపై భయం లేకుండా ఇలాంటి కేసులు పెడుతున్నారు. వైఎస్ జగన్ బంగారు పాళ్యం పర్యటనకు వేలాది మంది రైతులు వచ్చారు. దానికి ఎల్లో మీడియా ఫోటోగ్రాఫర్ వస్తే దాడి చేశారని కేసు పెట్టారు.
ఎఫ్ఐఆర్‌ని మార్చి మరి తప్పుడు కేసు పెట్టారు.నెల్లూరులో ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై టీడీపీ వాళ్ళు దాడి చేశారు. పోలీసులు ఉండగానే ప్రసన్న కుమార్ ఇంటిపై దాడి చేశారు.వాళ్ళ ముందే వస్తువులను కాల్చారు. వారం రోజులైనా ఎవరిపైనా కేసు పెట్టలేదు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.
తాడిపత్రిలో పెద్దారెడ్డిని హైకోర్టు చెప్పినా నియోజకవర్గంలోకి రానివ్వలేదు. పొదిలి, బంగారు పాళ్యం అన్ని చోట్లా తప్పుడు కేసులు పెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం. తప్పుడు కేసుల్లో ఉన్న అధికారుల పైన కూడా విచారిస్తాం. మా ఓపికను చేతకాని తనంగా తీసుకోవద్దని సూచించారు.

## విశాఖపట్నం పోర్ట్ వరల్డ్ టాప్ 20




విశాఖపట్నం : విశాఖపట్నం పోర్ట్ ప్రపంచంలోని 20 అద్భుత నౌకాశ్రయాలలో ఒకటని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్ చెప్పారు. ఇవాళ విశాఖ వచ్చిన ఆయన 320 కోట్ల రూపాయలతో చేసిన పోర్ట్ ఆధునీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బిమ్స్ టెక్ పేరుతో మ్యారి టైం కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సదస్సులో అంతర్జాతీయ వాటర్ వేస్, మారిటైమ్ ట్రేడ్ కి సంబంధించి అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో మారి టైం ట్రాన్స్ పోర్ట్ అగ్రిమెంట్ జరిగింది. ఈ కాంక్లేవ్ కు ఆరు దేశాల నుండి 26 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి 'ఈ రోజు జరిగిన కాంక్లేవ్ మంచి ఫలితాలు ఇస్తుందని భావిస్తున్నాం. మారిటైమ్.. ట్రేడ్స్ పై ఫలప్రదమైన చర్చ జరిగింది. భవిష్యత్తులో క్రూయిజ్ రంగం కీలకంగా పనిచేస్తుంది. విశాఖ పోర్టు ప్రపంచంలో టాప్ 20 లో ఉంది. విశాఖపట్నం పోర్టు పరిధిలో 320 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన చేశాం.' అని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నౌకాయాన శాఖ సహాయ మంత్రి ఠాకూర్, ఎంపీ భరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# గరిమెళ్ళ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

## ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 14

జాతీయ గేయ కవితా సార్వభౌముడు గరిమెళ్ళ సత్యనారాయణ జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని ఏపీయూడబ్ల్యూజే, స్వామ్నా సంయుక్తంగా డిమాండ్ చేశాయి. సోమవారం ఉదయం గరిమెళ్ళ జయంతి సందర్భంగా, స్థానిక నాగావళి తీరంలోని గరిమెళ్ళ విగ్రహానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు నివాళులర్పించారు. గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్. నవ చైతన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు, స్వామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు హాజరయ్యారు. మాకొద్దీ తెల్ల దొరతనం అనే పాట రచించి, గానం చేసి వందేళ్ళ క్రితమే గరిమెళ్ళ సంచలనం సృష్టించారని చెప్పారు. ఒక పాట రాసినందుకు, పాడినందుకు బ్రిటిష్ ప్రభుత్వ పాలనలో



దేశద్రోహం నేరం కింద మూడేళ్ల జైలు శిక్ష అనుభవించిన ఏకైక కవి, గాయకుడు గరిమెళ్ళ మాత్రమేనని అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వంటి సమరయోధులు అతడిని ప్రజల పాటల త్యాగయ్యగా కీర్తించారని చెప్పారు. గరిమెళ్ళ జీవితం విషాదాంతమని, చివరి రోజుల్లో కొన్నేళ్లు జర్నలిస్టుగా జీవించి, మద్రాస్ మహానగరంలో దయనీయమైన స్థితిలో మరణించారని తెలిపారు. దేశం కోసం వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా త్యాగం చేసిన, గరిమెళ్ళ జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇటీవల, కొందరి జయంతులను రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవాలగా ప్రకటించి, కళింగాంధ్రకు చెందిన గిడుగు, గురజాడ, గరిమెళ్ళ వంటి వారిని ఆ జాబితాలో ప్రస్తావించకపోవడం అన్యాయం అన్నారు. శ్రీకాకుళం జిల్లా ప్రజా ప్రతినిధులు జరిపిన. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిలర్ కుంచె చిన్నారావు, స్వామ్నా రాష్ట్ర నాయకులు సున్నం చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఐటీడీఏ సాయం



నెల్లూరు స్వర్ణసాగరం జూలై 14

ఇటీవల కావలి రూరల్ మండలం గౌరవరం గిరిజన కాలనీలో అగ్నిప్రమాదం జరిగి గిరిజన కుటుంబం సర్వం కోల్పోయింది .వీరిని ఆదుకునేందుకు నెల్లూరు రెడ్ క్రాస్ తో పాటు జిల్లా ఐటీడీఏ అధికారులు ముందుకు వచ్చి గిరిజన కుటుంబాన్ని పరామర్శించి వారికి అవసరమైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ ఐటీడీఏ బృందం సభ్యులకు అధికారులకు గిరిజన కుటుంబం ధన్యవాదాలు తెలిపారు

## మధ్యవర్తిత్వంపై అవగాహన అవసరం-జడ్జి బి. రూపశ్రీ



కనిగిరి స్వర్ణ సాగరం జూలై 14

మధ్యవర్తిత్వంపై న్యాయవాదులు, పోలీస్ లు,పారా లీగల్ వాలంటీర్లు, ప్రజలు అవగాహన కలిగిఉండాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. రూపశ్రీ కోరారు.రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు దేశం కోసం మధ్యవర్తిత్వంపై ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఒక వారం అవగాహన ప్రచారం సందర్భంగా సోమవారం కనిగిరి కోర్టు ప్రాంగణంలో మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మధ్యవర్తిత్వంపాత్ర, వాటివల్ల కలిగే ప్రయోజనాలు, ఆవశ్యకత వంటిఅంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు,వివిధ బ్యాంక్ ల ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన స్మశాన భూమిని కాపాడండి..



### తాసిల్దార్‌కు బూసపాళ్యం గిరిజనులు వేడుకోలు ...

వెంకటగిరి రూరల్: (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం: (జూలై 14)

గిరిజనులు భూస్వాములు కాకూడదా... గిరిజనులకు చెందిన భూమిని కబ్జా చేయడమే కాకుండా... ఆపై దౌర్జన్యాలకు దిగుతున్నారని జిల్లా దళిత గిరిజన సంఘ కార్యదర్శి వై. నందయ్య గిరిజనులతో కలిసి తాసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ సునీతకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంలో బూసపాళ్యం గిరిజనులు స్మశాన దారి కబ్జా గురించి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ,తిరుపతి కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్లు అర్జీ పిచ్చి ఫిర్యాదు చేశామన్నారు. వారి ఆదేశాల మేరకు తాసిల్దార్ నరసింహరావ్ వెంటనే గిరిజనులు కాలనీకి వెళ్లి ఎస్.టీ.కాలని నుండి స్మశానం వరకు పరిసీలించారు.ఈ విషయమై సోమవారం సీనియర్ అసిస్టెంట్ సునీత తహసీల్దార్ గారితో మాట్లాడి స్మశాన దారి కబ్జా నుండి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజనులు కె.సిద్ధరామయ్య, పి.వెంకటేశ్వర్లు,పి.నాగేశ్వరీ, జి.సుబ్బమ్మ,ఆర్. ఓసూరమ్మ , టీ.ధనమ్మ , గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలను ఎండగదాం- వైసీపీ ఇంచార్జి దద్దాల







### సూపర్ సిక్స్ పధకాలు హామీలు ఇవ్వటం ఎగ్గొట్టడం చంద్రబాబు నైజం

### కూటమి ప్రభుత్వం మోసాలను ఇంటింటికి తీసుకెళ్లాలి

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 14

అధికారం కోసం సాధ్యం కానీ హామీలు ఇవ్వడం, అధికారం దక్కాక మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన145 వాగ్దానాలు ఇచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఈ మోసాన్ని ఇంటింటికి వివరించాల్సిన బాధ్యత వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల పై ఉందని పేర్కొన్నారు.గత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను,నేడు చంద్రబాబు పాలనను బేరీజు వేసుకునేలా ప్రజల్లో ఆలోచింపచేయాలన్నారు. సోమవారం పీసీపల్లి మండలం స్థానిక పార్టీ కార్యాలయం మండల పార్టీ అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ " రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ చంద్ర బాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయినా ఎప్పుడూ మేనిఫెస్టో అమలు చేయలేదన్నారు. డైవర్షన్ రాజకీయాలతో ప్రజలను మభ్య పెట్టడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.రాష్టంలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు ఇస్తామని, ఆడబిడ్డ నిధి,అన్నదాత సుఖిభవ మరిన్ని పథకాలని చంద్రబాబు మరిసి పోయి అన్ని హామీలు నెరవేర్చి న్నట్లు చంద్రబాబు ప్రకటించడం సిగ్గు చేటన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి,వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు.అనంతరం మండల నాయకులతో కలిసి "బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ "అనే క్యూఆర్ కోడ్ ఉండే పోస్టర్లను ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపవరపు బొర్రా రెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మికాంత ఓకే రెడ్డి,ఉపాధ్యక్షులు యేరువ నరసింహ చౌదరి,కటికల వెంకటరత్నం,సైకం ఏడుకొండలు రెడ్డి,యూత్ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, సర్పంచులు మోత్కూరు నరేంద్ర,ఉండేలా వెంగళరెడ్డి ,చీమల బ్రహ్మ రెడ్డి,బద్దెల లక్ష్మీ రెడ్డి, పరుచూరి రమేష్,వైసీపీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సహాయం



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 14

కావలి రూరల్ మండలంగౌరవరం గిరిజన కాలనీలో గోల్కొండ మునీయ్య, వెంకాయమ్మ గిరిజన కుటుంభం చేపల గుంటల వద్ద పని చేసుకొని జీవిస్తుంటారు. 12.07.2025 శనివారం ఉదయం వారు పనికి పోయిన తరువాత 10 గంటల సమయములో వారు నివాసం వుంటున్న గుడిసె అగ్ని ప్రమాధములో పూర్తిగా కాలిపోగా గిరిజన కుటుంభం కట్టు బట్టలతో మిగిలినారు. విషయం జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ ద్వారా తెలుసుకున్న రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జనార్ధనరాజు కుకావలి రెడ్ క్రాస్ వారికి తెలియజేయగా, వారు వంట పాత్రలు,, ప్రొవిజన్స్ అందించి సహాయం చేసినందుకు రెడ్ క్రాస్ వారికి, సంఘటన జరిగిన వెంటనే స్పందించి సమాచారం అందించిన ఇండ్ల సురేంద్రకు యానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ.. చైర్మన్ పొట్లూరి శ్రీనివాసులుధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి దాతల సహకారం



స్వర్ణ సాగరం డోర్నకల్ జూలై 14

వైద్య ఆరోగ్యశాఖలో దాతల సహకారం, తోడ్పాటు మరువలేనిదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, అన్నారు. సోమవారం తోడేళ్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఎన్ కె ఆగ్రోస్ ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఒక రిఫ్రిజిరేటర్, 10 కుర్చీలు, మందులు పెట్టుకోవడానికి మూడు ర్యాకులు, ఒక స్ట్రెక్చర్ విరాళంగా అందించినందుకు ఆ సంస్థ వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ఎంతగానో సహకారిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సద్విజ, డాక్టర్ మేఘన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర భవన స్థలదాత తాళ్లూరి కృష్ణారావు, ఎన్ కె ఆగ్రోస్ ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పి ఆర్ ఓ శివప్రసాద్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి మంజుల సూపర్వైజర్లు వెంకన్న యాంజిలా, రాకేష్,ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం కొరకు మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామికి వినతిపత్రం అందజేసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం జూలై 14

కనిగిరి నియోజకవర్గం హెడ్ క్వార్టర్ కనిగిరిలో భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవనం లేకపోవడం చాలా బాధాకరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి సబ్ స్టేషన్ శ%శీ%కుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ మరియు సాధికారిత దివ్యాంగుల వృద్దుల సంక్షేమ సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ల శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి మర్యాదపూర్వకంగా పుష్పగుత్యం శాలువాతో సత్కారించి అంబేద్కర్ భవనం ప్రభుత్వ స్థలం కొరకు వినతి పత్రం అందజేసి కనిగిరి నియోజకవర్గంలో ఎస్సి ఎస్టీ బీసి మైనార్టీల జనాభా శాతం ఎక్కువుగా ఉంది.కనిగిరి మున్సిపాలిటీ జనాభా 50వేలు పై చిలుకు కలదు.అంబేద్కర్ భవనం స్థల పరిశీలన కొరకు అనేక సార్లు ప్రభుత్వ అధికారులను సంప్రదించడం జరిగింది. కాని ఇంత వరకు ఎటువంటి సమాధానం లేదు. కనుక తమరు వెంటనే స్పందించి అంబేద్కర్ భవనం కొరకు ప్రభుత్వ భూమిని కేటాయించి అంబేద్కర్ భవనం నిర్మాణమునకు చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరిత గతిన ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ఎస్పైను కలిసిన సాగునీటి సంఘం అధ్యక్షుడు రాజశేఖర్



స్వర్ణ సాగరం ఓజిలి జూలై 14:

ఓజిలి మండలం నూతన ఎ స్పై గా బాధ్యతలు స్వీకరించిన కుర్రా శ్రీకాంత్ ను గ్రద్దగుంట పంచాయతీ జోష్యులవారికండ్రిగ గ్రామం సాగునీటి సంఘం అధ్యక్షులు నలజాం రాజశేఖర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పైను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడి వెంకటయ్య మరియు పలువురు శాలువాతో ఎస్పై గారిని సత్కరించారు.

# మానిటరింగ్ కమిటీ సభ్యునికి సన్మానం



నెల్లూరు స్వర్ణసాగరం జూలై 14

బీజేపీ గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నెల్లూరు జిల్లా అభివృద్ధి కోఆర్డినేటర్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నామినేట్ ఐన సందర్భంగా నెల్లూరు నగరంలోని బీజేపీ కార్యాలయం లో బీజేపీ స్టోన్ హౌస్ పేట్ మండలం అధ్యక్షులు కోసూరి వెంకట సుధీర్ ఆధ్వర్యములో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ పాట్లూరి శ్రీనివాసులు బీజేపీ గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నెల్లూరు జిల్లా అభివృద్ధి కోఆర్డినేటర్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నామినేట్ ఐన సందర్భంగా నెల్లూరు నగరంలోని బీజేపీ కార్యాలయం లో బీజేపీ స్టోన్ హౌస్ పేట్ మండలం అధ్యక్షులు కోసూరి వెంకట సుధీర్ ఆధ్వర్యములో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డ, బీజేపీ కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ ,మందా రవి , సుబ్బారావు ,హరి సురేష్ , నరేష్ , దుత్తలూరు మండలం బీజేపీ అధ్యక్షులు కృష్ణ , మరియు బీజేపీ కార్యాలయం కార్యదర్శి ప్రసన్న లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు,మందా రవి , సుబ్బారావు ,హరి సురేష్, నరేష్ , దుత్తలూరు మండలం బీజేపీ అధ్యక్షులు కృష్ణ మరియు బీజేపీ కార్యాలయం కార్యదర్శి ప్రసన్న లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు,

# శ్రీకాళహస్తి సబ్ డివిజన్ ఆర్.డి.ఓ. గారికి సి.పి.ఐ. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమితి విజ్ఞప్తి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి సబ్ డివిజన్ ఆర్డిఓ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ సమితి వ్రాయునది.విషయం: రాయుడు మృతి పై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.సార్, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని జనసేన వినూత కోట కారు మాజీ డ్రైవర్ సిహెచ్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు మృతి ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి కోరుతున్నది 2019 సంవత్సరం నుండి తమ వద్ద ఎంతో నమ్మకంగా ఉన్న రాయుడును జనసేన నేతలు ఎందుకు హత్య చేశారో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది రాయుడు హత్యకు వ్యక్తిగత కారణాల లేక రాజకీయ కారణాలో విచారణ అధికారులు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు కావున మీరు ఈ సమస్యపై స్పందించి జ్యుడీషియల్ విచారణ జరిపిస్తారని కోరుకుంటున్నాం.

# వెంకటగిరి మున్సిపాలిటీ 13వ వార్డ్ నందు ఇంటి పక్కన వేలాడుతున్న కరెంటు సర్వీస్ వైర్లు

వెంకటగిరి స్వర్ణసాగరం,జూలై:14



తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణ మున్సిపాలిటి సుధర్శన్ నగర్ సచివాలయంలో సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరిగినది . ఇందులో బాగంగా 14వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య ప్రజాల దగ్గరనుండి అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.13వ వార్డు లోని దోరస్వామి రాజు ఇంటి పక్కన కరెంట్ సర్వీసు వైర్లు రోడ్లు కు మూడు అడుగుల ఎత్తులో ప్రమాద భరితంగా వెల్లడుతున్నాయి. చిన్న పిల్లలు తరచూ తిరుగుతూ ఉంటారు. షాక్ కొట్టే ప్రమాదం ఎక్కువగా ఉంది14 వ వార్డు అరుంధతి వాడ బిఎస్ఎన్ఎల్ ఆఫీసు దగ్గర ఉన్నటువంటి కరెంట్ ట్రాన్స్ఫార్మర్ శిథిలావస్థకు చేరినది. కులుటకు సిద్ధంగా ఉన్నది. అక్కడే రోడ్డు మధ్యలో కరెంట్ పోల్ వేసి ఇండ్లమీద నుంచి కరెంట్ లైన్ వేశారు, అందువలన చిన్నపాటి వర్షం వచ్చిన ఆ ఇళ్లలో వారు భయపడి ఇంటి నుండి బయటకు వచ్చేస్తున్నారు. కరెంటు అధికారులు ఇదివరకు 3సార్లు పరిశీలించి వెళ్లారు.కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకొనలేదు. మునిసిపల్ చైర్మన్, కమిషనర్ పరిశీలించి.కరెంట్ D.E.E/OPE/VGIRI కి రేఫర్ చేయవలసినదిగా కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలి

## ఈరోజు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వచ్చిన వినతులు 299

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు,స్వర్ణ సాగరం, జూలై 14



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదిత రులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పిజిఆర్ఎస్) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశి ంచా రు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు భూ సమస్యలు పరిష్కరిం చడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆరోజు సంబదిత ఎమ్మార్వోలు, డిప్యూటీ తాహసిల్దార్లు కచ్చితంగా నివేదికలతో రావాలని ఆదేశించారు. మొత్తం : 299 అర్జీలుఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు రెవిన్యూ శాఖకు సంబంధించి 198, పోలీస్ శాఖ 9, పంచాయతీరాజ్ 4, విద్యాశాఖ 7, ఐసిడిఎస్ 1, డిసేబుల్ వెల్ఫేర్ 5, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ 1, దేవదాయ శాఖ 1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ 3, డిఆర్డిఏ 17, డ్వామా 5, విద్యుత్ శాఖ 5, పౌరసరసాల శాఖ 6, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, పశుసంవర్ధక శాఖ 1, పట్టు పరిశ్రమల శాఖ 1, డిసిహెచ్ఎస్ 1, గురుకులం 14, డీ ఎం హెచ్ ఓ 1, భూగర్భ గనుల శాఖ 1, సర్వ శిక్ష అభియాన్ 5, ఉద్యాన శాఖ 2, రహదారులు మరియు భవనముల శాఖ 2, ఎంపీడీవో వి. కోట 1, ఎల్ డి ఎం 2, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 1, స్నాతక విద్య 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగరమాల రోడ్డు నిర్మాణ భూములకు నష్టపరిహారం అందించండి

## విశ్వనాథపుర అగ్రహారం ప్రజలు

కోట స్వర్ణసాగరం జులై 14

కోట మండలం కొత్తపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని విశ్వనాధపుర అగ్రహారం గ్రామంలోని ప్రజలు కోట తాసిల్దార్ కార్యాలయం నందు సాగరమాల రోడ్డు నిర్మాణం కింద మా భూములకి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా తాసిల్దార్ కి అర్జీ రూపంగా విన్నవించుకున్నారు. కొత్తపాలెం రెవెన్యూ పరిధిలోని విశ్వనాధ పుర అగ్రహారం గ్రామ సర్వే నంబర్ 97-3ఎ,97-3ఎ36ఖ,133-3ఎ, 221-1 పట్టా భూమికి చెందిన రైతులు కోట తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మేము దళితులం కావున మాకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదు అనీ ఆవేదన వ్యక్తపరిచారు.అధికారులు దయవుంచి తమకు నష్టపరిహారం ఇప్పించండి అని కోరారు.ఇప్పటికే పదే పదే కోట తాసిల్దార్ కార్యాలయంకు తిరిగి అలిసిపోయాము.జూన్ నెల 4వ తారీఖున కోట తాసిల్దార్ ని సంప్రదించగా జూన్ 26వ తారీఖున మీ అకౌంట్లోకి నష్టపరిహారం వేస్తామని చెప్పారు.అయినా ఇప్పటికీ మాకు నష్ట పరిహారం అందలేదు.నష్టపరిహారం చెల్లించకుండా మా పొలాల్లో రోడ్లు ఎలా వేస్తారు అని నిలదీశారు.మా భూములు లాక్కొని రోడ్లు వేశారని అప్పటి నుండి మాకు నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తు న్నారని అడిగితే రేపు మాపు అని సాకులు చెప్తున్నారని రైతులు వాపోయారు.దయచేసి ఇకనైనా మాకు నష్టపరిహారం ఇప్పించండి అని భూములు పోయిన రైతులు తెరవటూరు.రామయ్య,మన్నె కోటమ్మ, దానా.సుబ్బరామయ్య, ఇంగిలాల.రాజమ్మ,మామిడిపూడి రామయ్య, మామిడిపూడి కోటయ్య, మరియు గ్రామ ప్రజలు కోట తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.



# తీరనున్నజంగాల కండ్రిగ గిరిజన వాసుల కరెంట్ కష్టాలు



ముత్తుకూరు స్వర్ణసాగరం జూలై 14

సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని ముత్తుకూరు మండలం జంగాల కండ్రిగ కాలవ అంచున నివాసం ఉన్న గిరిజనుల యొక్క కరెంటు కష్టాలు తొలగించేందుకు తన వంతు ప్రయత్నాలు ప్రారంభించారు

లిగత ఐదేళ్ల వైసిపి పాలనలో పేట గిరిజనులకి ప్రభుత్వ పథకాలు అందకపోగా కనీసం రేషన్ కార్డు గాని ఆధార్ కార్డు గాని ఉండటానికి ఇల్లు గాని ఇవ్వలేక చేతకాక ఐదు సంవత్సరాలు సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ పార్టీ ఈరోజు జైలు జీవితాన్ని గడుపుతుంది.

లినేడు కూటమిలో భాగంగా పేద గిరిజనుల విషయంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వాళ్లకి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఇప్పించడంతోపాటు కూటమిలో భాగంగా మా వంతు మేము జనసేన పార్టీ నుంచి పేద గిరిజనులకి వల్ల గుడిసెల్లో వెలుగులు నింపే విధంగా ఎక్కడైతే కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారో వారికి మీటర్లు కట్టించి కరెంటు ఇప్పించి వాళ్ళ బిడ్డలు వాళ్లు చీకట్లో నుంచి వెలుగులలో జీవించే విధంగాపనిచేస్తున్నట్లు వివరించారు అందులో భాగంగా సోమవారం జంగాల కండ్రిగ వాసులకి వీధి లైట్లు వేయించ గలిగా%శీ% అదే విధంగా వాళ్ళకి కరెంటు మీటర్లు కట్టించాం రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రతి గుడిసెకి కూడా కరెంటు ఇప్పించే విధంగా చర్యలు చేపడతామని చెప్పి తెలియజేస్తూ బ్రహ్మదేవం సబ్స్టేషన్కు దగ్గరికి వెళ్లి కట్టిన మీటర్లని తొందరగా వాళ్ళకి అందుబాటు చేయాలని చెప్పి ఈరోజు వెళ్లడం జరిగింది ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఏఈ లకి డీఈలకి చేతులు జోడించి నమస్కరించి మానవతా దృక్పథంతో పేద గిరిజనులకి త్వరితగతిన మీటర్లు గాని వీధిలైట్లు గాని స్తంభాలు వేయించడంలో మానవతా దృక్పథాన్ని చూపిస్తారని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం

ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి ముత్తుకూరు మండల నాయకులు బోలా అశోక్ , కావలి మస్తాన్, దగ్గోలు సుమన్, శ్రీహరి ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయగణపతి స్వామివారికి విశేష పూజలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్





2025 జూలై 14 సోమవారం (సంకష్టహర చతుర్థి): శ్రీ విజయగణపతి స్వామివారికి విశేష పూజా కార్యక్రమములు, అలంకరణ ఘనంగా నిర్వహించబడినవి. స్వామివారి దివ్య కృపాకటాక్షములు అందరిపైనా ఉండాలని ప్రార్థనలు.శేఖర్ %విజయగణపతి భక్త బృందం, ఎన్టీఆర్ నగర్, శ్రీకాళహస్తి.

# కర్లపూడి లోని ప్రభుత్వ భూములను ఆక్రమణలు తొలగించండి





## గ్రామస్తులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా

స్వర్ణ సాగరం కె వి బి పురం:

కర్లపూడి గ్రామ సమీపంలోని కోవనూరు రెవెన్యూ సర్వే నంబరు 262 బ్లాక్ లో సుమారు 54 ఎకరాల ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమిస్తున్నారని గ్రామస్తులు కేవీబీపురం తాసిల్దార్ ఆఫీస్ వద్ద సోమవారం నాడు ధర్నా నిర్వహించారు

ఈ ధర్నా సందర్భంగా వారికి సిపిఎం పార్టీ మద్దతు గా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్, మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజులు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణలు తొలగించి పేదలకు ఇంటి స్థలాలు పంచి, ఇప్పటికే వాడుకుంటున్న స్మశానాలకు కేటాయించి మిగిలిన భూములను భూమిలేని పేదలకు పంచాలని తాసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. కే వి బి పురం మండలంలోని కొత్తూరు లోని దళితులు 35 మందికి ఇంటి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు మంజూరు చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఎగువపూడి గిరిజనులకు ఇప్పటికే నివాసమున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. స్పందించిన తాసిల్దారు మాట్లాడుతూ కర్లపూడి లోని ప్రభుత్వ భూములను ఆక్రమణలు తొలగించి బోర్డులు పెట్టాలని అధికారులను ఆదేశించారు.

కొత్తూరు దళితులకు ఇంటి స్థలాల కొరకు ప్రభుత్వ భూమిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని కోరారు, అలాగే ఎగువ పూడిలో గిరిజనులకు నివాసమున్నవారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి సర్వే చేసి రిపోర్టు ఇవ్వాల్సిందిగా వీఆర్వో, సర్వేరు, ఆర్ ఐ లను అదే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్లపూడి గ్రామస్తులు మధు వెంకటయ్య నాగరాజు కొత్తూరు వరలక్ష్మి ఎగువపూడి గిరిజనులు రమణమ్మ వెంకటమ్మ మూడు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# స్టీల్ పరిశ్రమలో వలస కార్మికుల ప్రాణాలకు భద్రత కరువు?

## నైపుణ్యం లేని కార్మికులతో భారీ యంత్రాల వద్ద పనులు









పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 14.

జీవనాధారం కోసం పొట్ట చేత పట్టుకుని పొరుగు రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు పలు పరిశ్రమలలో ప్రమాదకరమైన యంత్రాల వద్ద కాయ కష్టం చేస్తూ, నైపుణ్యం తెలియక, రక్షణ దుస్తులు లేకుండా పలుమార్లు ప్రమాదాల బారినపడి బలై పోతున్నారు. మండలంలోని పెన్నేపల్లి, శిరసనంబేడు గ్రామాలలో ఉన్న స్టీల్ పరిశ్రమలలో పలుమార్లు ప్రమాదాల సంభవించి అనేకమంది వలస కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. పెన్నేపల్లి గ్రామంలో ఉన్న ఎం.ఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో జనవరి ఒకటో తేదీన జరిగిన భారీ విస్పోటనంలో ముగ్గురు వలస కార్మికులు మృత్యువాత పడగా మరో నలుగురికి గాయాలైనాయి. అలాగే జూన్ 26న జరిగిన మరో ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలైనాయి. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే పరిశ్రమలో ప్రమాదాలు వల్ల కార్మికుల ప్రాణాలు పోవడానికి పలువురు క్షతగాత్రులు కావడానికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. పారిశ్రామిక అభివృద్ధి మాటున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీ యాజమాన్యానికి కల్పిస్తున్న అవకాశాలు ప్రమాదాలు పెరగడానికి ఒక తార్కానంగా మారింది. మండలంలో ఉన్న స్టీల్ పరిశ్రమల్లో ఎక్కువమంది పొరుగు రాష్ట్రాల వలస కార్మికులే ప్రమాదకరమైన భారీ యంత్రాల వద్ద పనులు చేస్తున్నారు. ఆయా పరిశ్రమలలో ఉన్న బాయిలర్లు, రియాక్టర్లు, లిక్విడ్ ఐరన్ పేలడంతో కార్మికులు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. పరిశ్రమలలోని భారీ యంత్రాల వద్ద పనిచేసే వలస కార్మికులకు కనీస అవగాహన నైపుణ్యం లేకపోవడం కూడా ఒక కారణంగా తెలుస్తుంది. నిరంతరము నడుస్తున్న భారీ యంత్రాలు అధిక ఒత్తిడికి లోనై విస్పోటనం చెందే పరిస్థితిని ముందుగానే పసిగట్టే టెక్నాలజీ లేకపోవడంతో ఇక్కడ కార్మికులు ప్రమాదాల బారిన పడటానికి మరో కారణంగా తెలుస్తుంది.

**పట్టించుకునే వారు లేరు...........** బతుకుతెరువు కోసం దూర ప్రాంతాల నుండి వలస వచ్చిన కార్మికులు ప్రమాదకరమైన యంత్రాల వద్ద పనులు చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నా స్థానికంగా పట్టించుకునే వారు కరువైనారు. పరిశ్రమలలో జరుగుతున్న అనేక ప్రమాదాల్లో సమాచారం బయటకు పొక్కకుండా దాటవేసే ఘటనలో ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు బాహాటకంగా విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పరిశ్రమలు తనిఖీ చేసేందుకు వచ్చే అధికారులతో లోపాయి కారి ఒప్పందాలు రహస్య మంతనాలు చేసుకుంటూ మీడియా ప్రతినిధులను పరిశ్రమ గేటు దాటనివ్వకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టడం విశేషం. జనవరి ఒకటో తారీకున జరిగిన భారీ విస్పోటనం వల్ల స్టీల్ పరిశ్రమ వద్దకు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు చేరుకొని పరిశీలించారు. అయితే కంపెనీ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. అందువల్ల జూన్ మాసంలో మరో ప్రమాదం జరిగి మరొకరు మృత్యువాత పడ్డారు. పేదల ప్రాణాలు ప్రమాదాల బారిన పడుతున్న వలస జీవుల కుటుంబాలు చితికి పోతున్న ఇక్కడ అధికార యంత్రాంగం పట్టించుకునే పరిస్థితిలో లేకపోవడం అన్యాయం. పరిశ్రమలలో కార్మికుల భద్రత ప్రమాణాలు ఎవరికీ పట్టడం లేదు. కార్మికుల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు ముందు జాగ్రత్త చర్యలు పరిశ్రమ శాఖలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. పరిశ్రమలను క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తూ ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కార్మిక చట్టాలను ఉల్లంఘించే కంపెనీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు యాజమాన్యంతో కుమ్మక్కై నెల మామూళ్లకు అలవాటు పడినట్లు తెలుస్తోంది. పరిశ్రమల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు సంభవిస్తున్న ప్రమాదాలు కార్మిక చట్టాల ఉల్లంఘన పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**కాలుష్య కోరల్లో గ్రామాలు........** పెన్నేపల్లి, శిరసనంబేడు గ్రామాల్లో ఉన్న స్టీల్ పరిశ్రమల నుండి విడుదలయ్యే భారీ పొగ వల్ల వాయు కాలుష్యం ఎక్కువై గ్రామస్తులు ఎక్కువ మంది శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో ఎన్నడూ లేని విధంగా ఆయా గ్రామాలకు చెందిన పలువురు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల గ్రామస్తులంతా తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో పరిశ్రమ పొగ కాలుష్యంపై ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం తీరుపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిరసనంబేడు గ్రామంలో ఉన్న అమ్మన్ ట్రై స్టీల్ పరిశ్రమ వాహనాలు రాకపోకలకు శాశ్వత రోడ్డు మార్గం లేదు. గతంలో ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక రోడ్డు భూమికి సంబంధించి భూ యజమానులు స్వాధీనం చేసుకోవడంతో పరిశ్రమ వాహనాలన్నీ గ్రామంలోని ప్రధాన వీధి గుండా నడుస్తున్నాయి. తద్వారా గ్రామంలోని చిన్నారులకు వృద్ధులకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గతంలో కూడా పరిశ్రమ లారీల కింద ఓ బాలిక మృతి చెందింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తిరుపతి కలెక్టరేట్ వద్ద ఏఐవైఎఫ్ ధర్నా




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. నిరుద్యోగులకు నెలకు ?3,000 భృతి ఇస్తామన్న హామీని అధికారంలోకి వచ్చాక విస్మరించినందుకు కూటమి ప్రభుత్వాన్ని ఖండించారు. ప్రధాన డిమాండ్లు: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు నిరుద్యోగులను మోసం చేసినందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి నేతృత్వంలో ధర్నా జరిగింది. రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ ధర్నా కార్యక్రమం చేపట్టారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. పాల్గొన్నవారు: జిల్లా కార్యదర్శి రామకృష్ణ సహాయ కార్యదర్శి మల్లికార్జున్ పూర్ణ, విక్రం, హరికృష్ణ,అశోక్,వేణు,సిద్దు తదితరులు

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం.

### డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

స్వర్ణ సాగరం సత్యవేడు



తిరుపతి జిల్లా సత్యవేడు మండలం వెంకట రాజులక ండ్రిగ్రామం వద్ద అక్రమంగా తరలిపోతున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా.నాగలాపురం అరుణ నది ఏటి నుంచి అక్రమంగా ఇసుక సరిహద్దులు దాటుతున్నట్టు ఆరోపణల నేపథ్యంలో దీనిపై స్థానిక పోలీసులు నిఘా ఉంచారు.ఈ క్రమంలో సత్యవేడు పోలీసులు సోమవారం ఉదయం వి ఆర్ కండ్రిగ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు.అదే సమయంలో రెండు ఇసుక ట్రాక్టర్లు రావడంతో పోలీసులు ఆపి రికార్డును పరిశీలించారు.అయితే ఇసుక తరలింపు సంబంధించి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని ఇందుకు సంబంధించిన డ్రైవర్లు శ్రీరాములు,సుబ్రహ్మణ్యంలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిసింది.కాగా స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు సత్యవేడుకు చెందిన ఇద్దరు టిడిపి నాయకులు యజమానులుగా గుర్తించారు.

## సత్యవేడులో అన్న క్యాంటిన్ భూమిపూజ్జ, సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం



### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు సుపరిపాలన కు తొలిఅడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. సుపరిపాలన కు తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సత్యవేడు టౌన్ లో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన సూపర్ సిక్స్ పథకంలో ఇప్పటికే పెన్షన్లు పెంపు, గ్యాస్ సిలిండర్ లు, తల్లికి వందనం పథకాలు దిగ్విజయంగా అమలు చేస్తున్నారన్నారు.ఇక ఆగష్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వెనువెంటనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20 వేలు, పేదలకు 3 సెంట్లు ఇంటి పట్టాలు, ఇల్లు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మరో వైపు రోడ్లు, వంతెనలు, డ్రైనేజీ అభివృద్ధి, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు వచ్చేలా చేసి యువతకు ఉద్యోగావకాశాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలు ఊపందుకున్నాయన్నారు. ఇంతలా అభివృద్ధి, సంక్షేమం నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలోనే సాధ్యమని ఎమ్మెల్యే కొనియాడారు. అంతకు ముందు సత్యవేడు లో నిర్మించ తలపెట్టిన అన్న క్యాంటీన్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సాంప్రదాయ బద్ధంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అన్న క్యాంటీన్ ల ద్వారా రూ.5 కే భోజనం పెట్టి ఆదుకుంటున్న ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలోమధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన జడ్పీ చైర్మన్



వి కోట స్వర్ణ సాగరం జూలై 14

చిత్తూరు జిల్లా వి కోట మండలంలో పట్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా బోధన, సౌకర్యాలపై విద్యార్థులను ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యత పరిశీలించారు. జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అందించాలని దాని వలన పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని అన్నారు.భవిష్యత్తులో పిల్లలు చురుగా ఉంటారని బాగా చదువుకొని ప్రయోజకులు అవుతారని తెలిపారు.నిరుపేద పిల్లలకు సరైన ఆహారం అందించలేక తల్లి తండ్రులు ఎంతో బాధపడుతూనారు. ఆది దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మధ్యన భోజనం పతకం ప్రవేశపెట్టారు.నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో తప్పనిసరిగా విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.

### - జనసేన జిల్లా కార్యదర్శి కొట్టేసాయి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై సోషల్ మీడియా వేదికగా కొన్ని పార్టీలకు చెందిన సంస్థల వారు శ్రీకాళహస్తి జనసేనపార్టీ లో జరిగిన దురదృష్ట ఘటనలపై పవన్ కళ్యాణ్ గారిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి 1టౌన్ ,సీ,ఐ.గారికి పిర్యాదు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు కుమార్,మహేష్,గరికపాటి చంద్ర,కవిత,పేట చంద్ర,పేట చిరంజీవి,పగడాల ప్రతాప్,ఈర్ల చిరంజీవి,సురేష్, బద్రి,మోహన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు తగవు

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్ని హత్య చేశారన్న నేరారోపణలు అరెస్ట్ అయిన జనసేన నాయ కులు కోటా వినుత, కోట చంద్రబాబు ఎమ్మె ల్యే సుధీరన్న పై నిరాధార ఆరోపణలు చేయటం తగదు అని. ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య అన్నారు జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ కోట వినుత, కోట చంద్రబాబుతో పాటు మరో ముగ్గురిని కోట వినుత దగ్గర పనిచేస్తున్న డ్రైవర్ రాయుడు హత్య చేశారన్న ఆరోపణతో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం రాత్రి చెన్నైలో కోర్టుకు తీసుకుని వెళ్లేటప్పుడు కోటా వినుత దంపతులు తమ



తప్పేమీ లేదంటూ ఇదంతా కావాలనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేశారు అని ఆరోపించడంపై సోమవారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య పత్రిక ప్రక టన ద్వారా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిపై నేరారోపణ వచ్చిన ప్పుడు దాన్ని నిరూపిం చుకునే బాధ్యత వారిదే అని అన్నారు. అలా చేయకుండా ఇతరులపై అబాండం మోపటం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సుధీరన్న ఎలాంటి వారో నియోజ కవర్గ ప్రజలందరికీ తెలు సన్నారు. అనవసరంగా తమ ఎమ్మెల్యే పై ఇలాంటి నిందలు వేస్తే ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు. ఎన్నికల ముందు నుంచి సుధీరన్న గెలుపు కోసం ఏనాడు ఆ దంపతులు పనిచేయలేదని గుర్తు చేశారు. అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి న సుధీరన్న పై ఆనాటి నుంచి విషం చిమ్ముతున్నారని అన్నారు. హత్యకేసులో అరెస్ట్ అవటం తో వారు ఏమి మాట్లాడు తున్నారో వారికే అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. అలాంటి వారు చేసే ఆరోపణలను నమ్మే పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు లేరని అన్నారు.

# వైభవంగా స్వామి వారి సంకటహర చతుర్థి







కాణిపాకం, జూలై 14: స్వర్ణ సాగరం

కాణిపాకం వైభవంగా స్వామివారి సంకటహర చతుర్థి.



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఆస్థాన మండపం నందు సోమవారం సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ స్వామివారికి వైభవంగా ఉదయం మరియు సాయంత్రం సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది, రాత్రి వైభవంగా ఆలయ మాడా వీధుల్లో స్వర్ణ రథోత్సవం (బంగారు రథోత్సవం) కోలాటాల నడుమ జన సందోహం భక్తులతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ,చిత్తూరు ఏఎస్పీ రాజశేఖర్ రాజు, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపరెడ్డెంట్లు కోదండపాణి, వాసు , టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, చిట్టిబాబు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం



## కొత్తచెరువు లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయ్ కుమార్ నాయుడు

స్వర్ణ సాగరం ఓబిలి జూలై 14:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని టిడిపి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. మండలంలోని కొత్తచెరువు గ్రామంలో కూటమి ఏడాది పాలన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు భీమవరం ఉదయ్ కుమార్, కృష్ణమ్మ నాయుడు, వెంకటసుబ్బానాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి కడుగు కార్యక్రమంను సోమవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పాలన విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. ఇప్పటికే ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంట్లో ఎంతమందైతే పిల్లలు ఉంటారో వారందరికీ తల్లికి వందనం పథకంలో భాగంగా నగదును జమ చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా ప్రభుత్వం ముందుకి వెళ్తుందని వారు కొని ఆడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు, పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారిపై సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు అసత్య ప్రచారం చేస్తున్నారు. న్యాయ విచారణలో ఉన్న అంశాన్ని రాజకీయ లబ్ది కోసం ఉపయోగించు కుంటున్నారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానిస్తున్నారు. టీడీపీ నాయకుల ఫిర్యాదు: కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాళహస్తి డిఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పాల్గొన్నవారు: మాజీ కౌన్సిలర్ శ్రీ నాగమల్లి దుర్గాప్రసాద్ ,బాలాజీ రెడ్డి ,ఖాదర్, వినయ్ కుమార్ ,సాయి ,చందు ,బాలాజీ, గిరి.

# ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ వాసుల భూపోరాటం - పట్టాల కోసం డిమాండ్





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం, ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ: 23 సంవత్సరాల క్రితం, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాయపనేని హరికృష్ణ, పి. వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటాల ఫలితంగా ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ వాసులకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ఒక్కో కుటుంబానికి 40 సెంట్ల చొప్పున భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే, ఇప్పటివరకు వారికి పట్టాలు మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో సోమవారం ఎల్లంపల్లి యానాదుల కాలనీ ప్రజలతో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుల సమావేశం జరిగింది. పట్టాల మంజూరు: 23 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలి. ఇంటి స్థలాలు: ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలి. భూమి కేటాయింపు తారు రోడ్డు వేసినందున భూమి కోల్పోయిన వారికి భూమిని కేటాయించాలి. యానాదుల భూములు కబ్జాకు గురవుతున్నందున, పట్టాలు ఉన్నాయని చెప్పుకునే వారిపై చర్యలు తీసుకోవాలి.

## ఆర్.డి.ఓ., తహసీల్దార్ న్యాయం చేయాలి.

రాయపనేని హరికృష్ణ (సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి జిల్లా కార్యదర్శి): రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టాలు మంజూరు చేయాలి. లేనిపక్షంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిరుపేదలు, అమాయకులైన యానాదుల జీవితాల్లో ఈ భూముల పంపిణీ గణనీయమైన మార్పు తీసుకువచ్చింది. ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయకపోవడం దారుణం. పాటూరు వెంకటరత్నం (సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు (ఏఐకేఎంఎస్) రైతుకూలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు): 23 సంవత్సరాల తర్వాత కూడా పట్టాలు మంజూరు చేయకపోవడం దారుణం. ఎస్టీలను చిన్నచూపు చూడకూడదు. రామిశెట్టి వెంకయ్య ((ఏఐకేఎంఎస్) అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు): పట్టాలు ఇచ్చేంతవరకు ఏఐకేఎంఎస్ అండగా నిలుస్తుంది. పోరాటాలకు కూడా మద్దతు ఇస్తుంది.కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఎం. అరుణ ((పి ఓ డబ్ల్యు) జిల్లా కన్వీనర్) జాకీర్ ((ఐ ఎఫ్ టి యు) డివిజన్ నాయకులు) తదితరులు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియామకాలు మరియు సన్మాన కార్యక్రమం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

నేడు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్త నియామకాలు జరిగాయి మరియు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కొత్త నియామకాలు: కాణిపాకం సురేష్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. నీడిగింటి పవన్ కుమార్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమితులయ్యారు. సన్మాన కార్యక్రమం: సురేష్ మరియు పవన్ కుమార్ ల అనుచరులు సాయి, బిందు తేజ, లక్ష్మీ ప్రసాద్, సెల్వరాజ్, గణేష్, చిట్టి బాబు, ముని తదితరులు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారిని కలిసి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం మాజీ శాసనసభ్యులు సురేష్ మరియు పవన్ లను సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి బర్రి సుదర్శన్ రెడ్డి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు మైనార్టీ సెల్ అధ్యక్షులు పటాన్ ఫరీద్ యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్ కంట ఉదయ్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి ఆర్కాట్ల శేఖర్ పెరుమాల చౌదరి జివికె రెడ్డి జయ కృష్ణ రెడ్డి

# అందరి సహకారంతో పూతలపట్టు మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దాం ఎంపీడీవో నాగరాజు




పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 14

ప్రజా ప్రతినిధులతో అన్ని శాఖల అధికారులతో పూతలపట్టు మండలాన్ని అన్ని విధాలఅభివృద్ధి బాటలో నడిపిద్దామని పూతలపట్టు ఎంపీడీవో నాగరాజు అన్నారు సోమవారం స్థానిక మండల కేంద్రంలో సర్వసభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా శాఖల అధికారులు గ్రామాలలోఏ సమస్య తలెత్తకుండా తమ దృష్టికి వచ్చిన వెంటనే వాటి పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు అనంతరం తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ 25 గ్రామపంచాయతీలలో స్మశాన సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి వచ్చినట్లయితే వాటి పరిష్కార మార్గం వెంటనే పరిష్కార మార్గాలు చూపిస్తామన్నారు అదేవిధంగా భూ సర్వే ఇప్పటివరకు వడ్డేపల్లి పేట అగ్రహారం వావిల్ తోట గ్రామపంచాయతీ నందు జరుగుతున్నదన్నారు మిగిలిన పంచాయతీలలో ఈ భూ సర్వే జరుగుతుందన్నారు అదేవిధంగా ఆయా శాఖల అధికారులు పథకాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి వైస్ ఎంపీపీ ద్వారక నాగిరెడ్డి జడ్పిటిసి దేవిక సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగాఎర్ర మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సిట్ ఏర్పాటు చేయండి



## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు

చిత్తూరు ( శ్రీరంగరాజాపురం) స్వర్ణ సాగరం: (జూలై 14)

చిత్తూరు జిల్లా,జీడి నెల్లూరు నియోజకవర్గం, పాలసముద్రం మండలం లో గత కొద్ది రోజులుగా అక్రమంగా కొండలు తవ్వి ఎర్రమట్టి ని పక్క రాష్ట్రం తమిళనాడు కు తరలిపోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు పాలసముద్రం మండలంలోని సాయినగర్,ఎస్ ఆర్ ఆర్ కండ్రిగ,వనదుర్గాపురం తదితర గ్రామ పరిసరాల్లో కొండల్లో భారీ హిటాచీ యంత్రాలు ఉపయోగించి వందలాది టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని తరలిస్తున్న వారి చర్యలు చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు??

# నాణ్యమైన విద్యుత్ అందిస్తాం





## మంత్రి గొట్టిపాటి రవికుమార్

**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 14**

కనిగిరి నియోజకవర్గములో విద్యుత్ సమస్య తల్లెత కుండా చేస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డులో నూతనంగా 33/11సబ్ స్టేషన్ ను మంత్రులు గొట్టిపాటి రవికుమార్ డోలా బాల వీరాంజనేయ స్వామి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో నాణ్యమైన విద్యుత్ సేవలను అందించెందుకు ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నరు.

# చంద్రబాబుతో సుపరిపాలన సాధ్యం





## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 14**

రాష్ట్రంలో సీఎం చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కాశిరెడ్డి కాలనీలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని తెలియజేశారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు చేరుతూ ఏడాది గడిచిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధిని చేస్తున్న ముఖ్యమంత్రికి అండగా ఉండాలని తెలియజేశారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కలుకూరి బాల కృష్ణ,సాలమ్మా, గోపాలు, శ్రీను,భాషా కూటమి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో త్రాగునీటి పైపులు మరమ్మత్తులు- రెండు రోజులపాటు త్రాగునీటి సరఫరా నిలిపివేత

**నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 14**



నాయుడుపేట మున్సిపాలిటీ లోని పలు ప్రాంతాల్లో 2 రోజులు తాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ షేక్.ఫజులుల్లా ఒక ప్రకటన లో తెలియజేశారు. తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్ కు మరమ్మతులు చేయడం కోసం పట్టణంలోని పొగ గొట్టం కాలనీ, కాలవ గట్టు కాలనీ, జైహింద్ కాలనీ, శంకరాపురం, బాలాజీ గార్డెన్, బ్రాహ్మణ వీధి, ప్రధాన వీధి ప్రాంతాల్లో రెండు రోజులు పాటు తాగునీటి సరఫరా నిలిపి వేయబడునని కమిషనర్ తెలియజేశారు. అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తామని తెలిపారు.ఆయా ప్రాంత ప్రజలు తాగునీటి కోసం 9849742056,9666612592,9491285256 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# మహిళ అని చూడకుండా హేళన చేసి మాట్లాడడం రాజకీయ లక్షణం కాదు ప్రసన్న..






**కొడవలూరు, స్వర్ణ సాగరం జులై 14 :**

నార్త్ రాజుపాలెం నందు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై ప్రసన్న అనుచిత వాక్యాలు మాట్లాడడం సరికాదని మండలం టిడిపి నాయకులు భారీ ఎత్తున కొవ్వొత్తులు తో మహిళలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, టిడిపి నాయకులు మాట్లాడుతూ ఒక మహిళ ఎమ్మెల్యేను అనుచిత వాక్యాలు చేయడం పద్ధతి కాదని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకుల పై కేసులు నమోదు చేసి, దాడులు చేయించిన ఘనత ఎవరిదంటే ప్రసన్న కుమార్ రెడ్డికి దక్కుతుంది అని అన్నారు. ఒక మహిళ అని చూడకుండా హేళల చేసి మాట్లాడడం రాజకీయ నాయకుడి లక్షణం కాదని అన్నారు. కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు. మరోసారి ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు అని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర నాయుడు, యల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, తువ్వర ప్రవీణ్ కుమార్, బండి కిరణ్ కుమార్, కోవూరు వెంకీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజదొంగ అరెస్ట్ - పోలీసులకు రివార్డులు





## 52 సవర్ల బంగారు నగలు స్వాధీనం

**నాయుడుపేట స్వర్ణసాగరం జూలై 14**

తిరుపతి జిల్లాలో నాయుడుపేట, తడ, వరదయ్యపాలెం,సత్యవేడు, శ్రీసిటీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడి బంగారం దొంగతనం చేసిన ముద్దాయిని నాయుడుపేట పట్టణ సీఐ బాబి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసారు.ఈ సందర్భంగా సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్ పి హర్షవర్ధన రాజు వివరాలు వెల్లడించారు.నాయుడుపేట పట్టణంలోని మూకాంబికాదేవి ఆలయం వీధిలో ఓ ఇంటిలో దొంగతనం జరిగిన కేసుపై నాయుడుపేట అర్బన్ పోలీసులు విచారణ చేపట్టి దొంగతనానికి పాల్పడి ముద్దాయి పార్వతీపురం జిల్లాకు చెందిన చందక మణికంఠగా అరెస్టు చేశారని తెలిపారు.అరెస్ట్ చేయబడిన ముద్దాయి చందక మణికంఠ నుంచి దాదాపు 37,44,000 రూపాయల విలువ కలిగిన 52 సవర్ల(416గ్రాములు) బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.అనంతరం నాయుడుపేట డి.ఎస్.పి చెంచుబాబు పర్యవేక్షణలో కేసును చేదించడంలో కీలకంగా వ్యవహరించిన నాయుడుపేట పట్టణ సిఐ బాబి,ఎస్ఐ ఆదిలక్ష్మి,హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజు,కానిస్టేబుళ్ళు దయాకర్,భానుతేజ,హొంగార్డ్ వెంకటేశ్వర్లు,డ్రైవర్ సుబ్రమణ్యంలను ఎస్పీ హర్ష వర్ధన్ రాజు అభినందించి రివార్డులను అందించారు.

# కూటమిపాలన అమానుష్య నిర్ణయాలపై కాంగ్రెస్ నేతల దుమారం

**స్వర్ణ సాగరం, సూళ్లూరుపేట,జూలై :**




సోమవారం సాయంత్రం సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపాన అంబేద్కర్ విగ్రహం వద్దా నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు.మాజీ కేంద్ర మంత్రి ఎంపీ చింతామోహన్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వంపై విమర్శలతో మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం పాలన చేపట్టిన అనంతరం రాష్ట్రాన్ని అధోగతి పాలు వ్యవస్థ అవినీతి పెరిగిందని వ్యాఖ్యానించారు.అంతేకాక సూళ్లూరుపేట పట్టణంలో అవినీతి పాలన సాగుతుందని సామాన్య ప్రజలకు హామీల వర్షం కురిపించి పాలక పగ్గాలు చేపట్టిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజలకు మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ కేంద్రమంత్రి ఎంపీ చింత మోహన్.ప్రభుత్వం చేపడుతున్న అమానుష చర్యలతో అభం శుభం తెలియని పేద మధ్యతరగతి విద్యార్థులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం అంటూ ధ్వజమెత్తారు.ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం ఒక్క పూట భోజన సౌకర్యం కలుగుతుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకునేందుకు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వ నేతలు చేపడుతున్న పాలనను చూస్తుంటే ప్రైవేట్ విద్యా సంస్థల అభివృద్ధికి దోహదపడుతున్నట్టు ఉందని విమర్శించారు.ఈ నేపథ్యంలోనే మధ్యాహ్న భోజన పథకం రద్దు పై చర్యలు చేపడుతున్నట్టు సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయని తెలిప్యారు. ఇప్పటికే కూటమిపాలనపై ప్రజల్లో వ్యతిరేకత మరియు అవినీతి పాలన అంతా ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వంలోకి గట్టి బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో సోమవారం తిరుపతి జిల్లా మాజీ ఎంపీ చింతా మోహన్ సూళ్లూరుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం రద్దు చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని చంద్రబాబు కూటమి పాలన పై ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేతలు.ఈ నేపథ్యంలో విద్యార్థుల పట్ల వ్యతిరేక విధానాలతొ ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసే ప్రయత్నం తో పాటు మధ్యాహ్న భోజన పథకాలను రద్దు చేయాలని ఆలోచనలను మానుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం చేపడుతున్న అమానుష్య నిర్ణయాలతొ రాష్ట్ర ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. కూటమి పాలన చేపడుతున్న నిర్ణయాలను తక్షణం మానుకొని యెడల ఈ నిరసన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలను ముట్టరించి కార్యాల యాల ఎదుట నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చ రించిన మాజీ కేంద్రమంత్రివర్యులు ఎంపీ చింతామో హన్.ఆయన వెంట సూళ్లూరుపేట పట్టణ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు


# అసత్య ప్రచారకులును కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకులు

**రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 15**



జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసు పై కోటా చంద్రబాబు దంపతులు చేసిన దుష్ప్రచారాలను నిజనిర్ధాహరణ కాకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని తేదేపా నాయకులు సోమవారం సాయంత్రం రేణిగుంట డి.ఎస్.పి కి ఫిర్యాదు చేశారు. వారు చేస్తున్న వ్యాఖ్యలపై 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలను బల మధ్య మాల మాధ్యమాల ద్వారా సోషల్ మీడియాలో ప్రచురింపచేసి వారి మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రచారం చేసిన వారిపై చట్టరీత్యాతకు చర్యలు తీసుకోవాలని రేణిగుంట టిడిపి పార్టీ కుటుంబ సభ్యులు రేణిగుంట డిఎస్పి కి ఫిర్యాదు చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ భాషా, టిడిపి సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల సెక్రెటరీ సీటీ సుబ్రహ్మణ్యం, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం, భాస్కర్ యాదవ్, నాదముని రెడ్డి, నాగేశ్వర రావు, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రంపై స్టే.. పిటీషన్ విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం



న్యూఢిల్లీ: ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం రిలీజ్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ స్టేను సవాల్ చేస్తూ ఇవాళ చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అత్యవసరంగా తమ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని కోరారు. అయితే ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. బుధవారం లేదా మరుసటి రోజు.. ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం స్టేపై విచారణ జరపనున్నట్లు జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్యా బగ్చీతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. ఉదయ్‌పూర్ ఫైల్స్:కన్నయ్య లాల్ టేలర్ మర్డర్ టైటిల్‌తో ఈనెల 11వ తేదీన సినిమాను రిలీజ్ చేయాలని భావించారు. వాస్తవానికి ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ సర్టిఫికేట్ వచ్చింది. కానీ ఆ ఫిల్మ్‌ను ప్రదర్శించరాదు అని ఢిల్లీ హైకోర్టు రిలీజ్‌పై స్టే ఇచ్చింది. సినిమాను పర్మనెంట్‌గా బ్యాన్ చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థిస్తున్నారని, దీనిపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రాన్ని రిలీజ్ చేయకుండా స్టే ఇస్తున్నామని ఢిల్లీ హైకోర్టు జూలై 10వ తేదీన కోర్టులో పేర్కొన్నది. సమాజంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేయాలని హైకోర్టు అభిప్రాయపడింది. జామియత్ ఉలామా ఇ హింద్ అధ్యక్షుడు, దారుల్ ఉలూమ్ దియోబాండ్ ప్రిన్సిపాల్ మౌలానా అర్షద్ మదాని ఫిల్మ్‌పై బ్యాన్ విధించాలని తన పిటీషన్‌లో కోరాడు. జూన్ 26వ తేదీన రిలీజైన ట్రైలర్‌లో అభ్యంతరకరమైన డైలాగ్‌లు ఉన్నాయని పిటీషన్‌లో పేర్కొన్నాడు. పిటీషనర్ల కోసం జూలై 9న చిత్రాన్ని ప్రదర్శించాలని హైకోర్టు తన తీర్పులో నిర్మాతలను ఆదేశించింది. ఉదయ్‌పూర్‌కు చెందిన టేలర్ కన్నయ్య లాల్‌ను 2022 జూన్‌లో మర్డర్ చేశారు. మొహమ్మద్ రియాజ్, మొహమ్మద్ గౌస్ ఆ హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ నేత నుపుర్ శర్మ చేసిన వ్యాఖ్యలకు చెందిన అంశాన్ని కన్నయ్య లాల్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన నేపథ్యంలో అతన్ని హతమార్చారు. ఎన్ఐఏ పోలీసులు ఈ కేసు విచారిస్తున్నారు. యూఏపీఏ కింద నిందితులపై కేసు పెట్టారు. జైపూర్‌లోని ఎన్ఐఏ కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నది.




# కిరణ్ అబ్బవరం బర్త్ డే స్పెషల్ .. అంచనాలు పెంచిన గ్లింప్స్

టాలీవుడ్‌లో హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన సినిమాలు చేస్తున్న హీరో కిరణ్ అబ్బవరం. రాజావారు రాణిగారు సినిమాతో తెలుగుతెరకు పరిచయం అయిన ఈ కుర్ర హీరో మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఆ తరువాత ఏడాదికి నాలుగైదు సినిమాలు రిలీజ్ చేయడం మొదలుపెట్టాడు. అయితే కిరణ్ సినిమాల్లో కొత్తదనం లేదని ప్రేక్షకులు పలు విమర్శలు చేశారు. దాంతో తాను చేసిన తప్పేంటో తెలుసుకున్న కిరణ్ ఒక ఏడాది గ్యాప్ తీసుకొని.. లుక్, కథ అన్ని మార్చి క సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడంతో కిరణ్ వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటికే - ర్యాంప్ సినిమా సెట్స్ మీద ఉండగా.. ఇటీవల మరో సినిమాను ప్రకటించాడు. . రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు బేబీ డైరెక్టర్ సాయి రాజేష్ కథను అందిస్తున్నాడు.  ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకు చెన్నై లవ్ స్టోరీ అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఇందులో గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ఒక చిన్న గ్లింప్స్ విడుదల కాగా, ఆ గ్లింప్స్ తోనే మణిశర్మ సినిమాపై అంచనాలు పెంచాడు. ఇక ఈ రోజు కిరణ్ అబ్బవరం బర్త్ డే సందర్భంగా కె ర్యాంప్ సినిమాకి సంబంధించి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇందులో కిరణ్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ చూస్తుంటే మూవీ మంచి హిట్ సాధించడం ఖాయం అంటున్నారు. గ్లింప్స్ ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది.

# సినీ ఇండస్ట్రీలో మరో విషాదం..! అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు..





వెండితెరను ఏలిన అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సరోజాదేవి తుదిశ్వాస విడిచారు. ఎన్టీఆర్, ఎంజీఆర్, ఏఎన్నార్‌తో నటించారామె.. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళం, హిందీ భాషల్లో 200 సినిమాలకుపైగా సరోజాదేవి నటించి మెప్పించారు. 1938 జనవరి 7న సరోజాదేవి జన్మించారు. సరోజా దేవి 1955లో 'మహాకవి కాళిదాస' చిత్రం ద్వారా నటనా రంగ ప్రవేశం చేసింది. ఆ సమయంలో ఆమెకు 17 సంవత్సరాలు. పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలు సరోజాదేవిని వరించాయి. బడిపంతులు, భూకైలాస్, సీతారామ కల్యాణం, కష్టసుఖాలు వంటి సూపర్‌హిట్ సినిమాల్లో ఆమె నటించారు. జగదేకవీరుని కథ, ఇంటికి దీపం ఇల్లాలే, పవిత్ర ప్రేమ, శ్రీకృష్ణార్జున యుద్ధము, దానవీర శూర కర్ణ, ఆత్మబలం వంటి సినిమాలతో ఆమె ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. సరోజాదేవి మరణం పై టాలీవుడ్ సెలబ్రెటీలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సరోజాదేవి 1967లో హర్షను వివాహం చేసుకుంది. ఆమె భర్త 1986లో మరణించారు. ఇప్పుడు సరోజాదేవి అంత్యక్రియలు ఆమె భర్త హర్ష సమాధి పక్కనే జరగనున్నాయి.సరోజాదేవికు 87 సంవత్సరాలు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సరోజా దేవి కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతోంది. ఆమె ఆరున్నర దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో ఉన్నారు.



# ఆ సినిమా కోసం కేవలం పది రోజుల్లో పది కిలోల బరువు తగ్గిన శింబు

తమిళ సినీ పరిశ్రమలో తన టాలెంట్‌తో ఎంతగానో ఆకట్టుకుంటున్న నటుడు శిలంబరసన్ అలియాస్ శింబు. కొన్నేళ్ల క్రితం వరకూ వ్యక్తిగత వివాదాలతో, కెరీర్ లో అంతగా ఎదగలేకపోయాడు. ఇప్పుడు మాత్రం తన దృష్టి అంతా సినిమాలపై ఉంచుతూ చాలా డెడికేషన్‌తో వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నాడు. తాజాగా శింబు, పేరున్న దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నాడు. గతంలో ధనుష్‌తో కలిసి వడ చెన్నై వంటి కల్ట్ క్లాసిక్‌ను తెరకెక్కించిన వెట్రిమారన్, అదే బ్యాక్‌డ్రాప్‌తో శింబు కోసం కొత్త కథను సిద్ధం చేశాడు. ఈ సినిమా కోసం వెట్రిమారన్, వడ చెన్నై రైట్స్‌ను కూడా ధనుష్ నుంచి అధికారికంగా తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఆసక్తికర అంశం ఏంటంటే, ఈ సినిమాలోని పాత్ర కోసం శింబు కేవలం 10 రోజుల్లో 10 కిలోల బరువు తగ్గాడు! ఇప్పటికే 'థగ్ లైఫ్'లో నాజూకు లుక్‌లో కనిపించిన శింబు, ఇప్పుడు వెట్రిమారన్ సినిమాలో మరింత బక్కగా కనిపించనున్నాడట. పాత్ర డిమాండ్ చేయడంతో శింబు కష్టపడి బరువు తగ్గాడు. శింబు బరువు సినిమాలోని పాత్రల కోసం తరచుగా మారుతూనే ఉంటుంది. కొన్ని పాత్రల కోసం బరువు పెరిగితే, మరికొన్నింటి కోసం బరువు తగ్గుతాడు. ఉదాహరణకు, 'మానాడు' సినిమా కోసం దాదాపు 30 కేజీల బరువు తగ్గాడు. మరొక సినిమా కోసం 13 కేజీలు తగ్గినట్టు సమాచారం.. అయితే, కొన్ని పాత్రల కోసం బరువు పెరిగే అవసరం కూడా ఉంటుంది, ఉదాహరణకు, 'అన్బానవన్ అసరాదవన్ అడంగదవన్' సినిమాలో ఒక వృద్ధుడి పాత్ర కోసం బరువు పెరిగారు. ఇప్పుడు వెట్రిమారన్ సినిమా కోసం ఏకంగా 10 కేజీల బరువు తగ్గాడు. చిత్రంలో శింబు పాత్ర అత్యంత నేచురల్‌గా ఉంటుందట. ఇంతకుముందు 'వడ చెన్నై 2' ధనుష్‌తో చేయాలని భావించిన వెట్రిమారన్, అది కుదరకపోవడంతో కొత్త కథను తీసుకుని, శింబుతో సినిమాను తెరకెక్కించబోతున్నాడు. ఇందులో మరో విశేషం ఏంటంటే, 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించనున్నాడు. ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుండగా, సెట్స్‌పైకి ఈ నెలాఖరులోపే వెళ్లే అవకాశం ఉంది. వచ్చే ఏడాది వేసవిలో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.



# కుందనపు బొమ్మలా రెజీనా..

అందాల ముద్దుగుమ్మ రెజీనా కసాండ్రా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే, పిల్లా నువ్వు లేని జీవితం సీనిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఈ బ్యూటీ తాజాగా, నులక మంచంతో బ్రౌన్ కలర్ లంగావోనీలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇవి అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. బ్యూటీ రెజీనా కసాండ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. 2012లో శివ మనసులో శృతి సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుని, సైమా ఉత్తమ తొలి చిత్ర నటిగా అవార్డు అందుకుంది. ఇక ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరు ఫిదా అయిపోయారు. అంతలా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు చాలా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. దీంతో రెజీనా, రోటీన్ లవ్ స్టోరీ, పిల్లానువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, పవర్, వంటి చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా పిల్లా నువ్వు లేని జీవితం మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక తెలుగులో సందీప్ కిషన్‌తో పలు సినిమాలు చేసింది. అయితే ఈ క్రమంలోనే ఈ బ్యూటీ ఈ హీరోతో ప్రేమలో ఉన్నట్లు అనేక వార్తలు వచ్చాయి. కానీ వీటన్నింటిని సందీప్ కిషన్ కొట్టిపారేస్తూ.. తాము మంచి స్నేహితులం అంటూ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రూమర్స్ మాత్రం ఆగడం లేదు. రెజీనా కసాండ్రా ప్రస్తుతం తెలుగులో ఎక్కువ సినిమాలు చేయకపోయినప్పటికీ, కోలీవుడ్‌లో మాత్రం వరసగా ఆఫర్స్ అందుకుంటూ బిజీగా గడుపుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బుల్లితెర డ్యాన్స్ షో ఢీలో జడ్జీగా వ్యవహరిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్రౌన్ కలర్ లంగావోనీలో, నులక మంచం వద్ద అందంగా పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.